# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 8 | జులై, 2026 | పుటలు 28


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 6-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 9 | తెలంగాణ |
| 10-11 | ఆంధ్ర ప్రదేశ్ |
| 12 | మహారాష్ట్ర |
| 12 | ఛత్తీస్గఢ్ |
| 13 | కలం స్నేహితులు |
| 14 | వ్యవస్థాపక సీమ |
| 15 | వివాహ వేదిక |
| 16-17 | ప్రతిభాస్థలి |
| 17 | మన యూట్యూబర్లు |
| 18-19 | భువన కరణం |
| 19-20 | ఆరోగ్యమస్తు |
| 21-23 | ఐక్యవేదిక విశేషాలు |
| 24-28 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## శిష్టకరణం ఐక్యవేదిక యొక్క కీర్తనీయ 6 సంవత్సరాలు!




## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు



1) విజయనగరం కు చెందిన శిష్టకరణం ప్రముఖులు శ్రీ పట్నాయకుని ప్రమోద్ కుమార్ గారి అమ్మాయి చి. పట్నాయకుని విష్ణు ప్రియ పదవతరగతి పరీక్షల్లో 95 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా విజయనగరం జిల్లా శిష్ట కరణం ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు JVS ట్రస్ట్ వారు 6-6-2026 నాడు, అలాగే మదర్ తెరెసా సేవాసంఘం వారు 7-6-2026 నాడు విజయనగరం లో జరుపుతున్న సభలో పారితోషికం తో సత్కరిస్తున్నారు.

2) 07/06/2026 న, విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, అధ్యక్షులు & ప్రిన్సిపల్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, విజయనగరం పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో 2025-26 సంవత్సరంలో చదువుతూ, 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు సేవా సంఘం తరపున మెమెంటో, సాలువ, ప్రముఖ వ్యక్తుల పుస్తకంతో పాటు 500/- రూపాయల నగదు పారితోషకంతో సి.బి.ఐ, డి.ఐ.జి రంభ మురళి గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డీఐజీ మురళి గారు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుతూ బట్టీపట్టే విధానం కాకుండా, సబ్జెక్ట్ ను అర్థం చేసుకొని చదువుతూ, కమ్యూనికేషన్ స్కిల్స్ సంపాదిస్తే మనం సాదించాలనుకున్న విజయాలకు చేరువవుతామని, అలాగే చదువుతోపాటు క్రమశిక్షణ అనేది చాలా అవసరమని, అలాగే పెద్దలు, తల్లిదండ్రులు, గురువులు పట్ల గౌరవమర్యాదలు ఎప్పుడూ ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ డాక్టర్ ఏ. ఎస్. ప్రకాశరావు గారు, సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం గారు, సంఘ సభ్యులు శ్రావణి, సత్యం మాస్టారు, చిన్నాదేవి గారు, శ్రీనివాస్, శివదీప్, కీర్తన, తనీష్ తదితరులు పాల్గొన్నారు.



3) వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం, జర్నలిస్టులకు ప్రతిభ పురస్కారాలు, పిల్లలకు స్కాలర్షిప్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ పెద్ద పాప కుమారి డబ్బీరు హర్షవర్ధని బిటెక్ 93% సాధించినందుకు గాను, చిన్న పాప చి. శ్రీహృదిక కి 8వ తరగతిలో స్కూల్ ఫస్ట్ సాధించినందుకు గాను, అలాగే శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ కూడా బెస్ట్ సింగర్ గా అవార్డు ఇవ్వడం జరిగింది.



## రాజకీయ రంగం లో శిష్టకరణములు



1) హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి కూరాడ పావని, విశాఖపట్నం.




2) ఎస్ కోట లోని సంతపేట గ్రామానికి చెందిన మన శిష్టకరణం ప్రముఖులు, రాజకీయ నాయకులు అయిన శ్రీ MVSN రావు పట్నాయక్ గారు YSRCP పార్టీ విలేజ్ సోషల్ మీడియా వింగ్, జనరల్ సెక్రటరీ గా నియమించబడ్డారు.

అలాగే చీపురుపల్లి లోని మెరకముడిదాం గ్రామం కు చెందిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ మురహరిరావు వెంకటరావు గారు YSRCP విలేజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించబడ్డారు.

3) టీడీపీ హయాం లో నాలుగవ పోస్ట్ మన శిష్ట కరణాలకు. మన వారు మరింత మంది మంచి నామినేటెడ్ పదవులు సాధించాలని కోరుకుంటున్నాము:

i) తర్లకోట PACS లో డైరెక్టర్ గా శ్రీ రఘుపాత్రుని సుదర్శన రావు

ii) శ్రీకాకుళం శ్రీ ఉమారుద్ర కోటేశ్వర స్వామివారి ఆలయ పాలక మండలి సభ్యురాలిగా శ్రీమతి శలిహుండాం శ్రీదేవి (వైఫ్ ఆఫ్ శ్రీ శలిహుండాం రవికుమార్, జర్నలిస్ట్)

iii) వైజాగ్ జగన్నాథ స్వామి ఆలయం బోర్డు మెంబర్ గా శ్రీ మంత్రి శలివాహన

iv) శ్రీకాకుళం RIMS హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా, చల్లవానిపేట కు చెందిన మన శిష్టకరణం ప్రముఖులు, టీడీపీ నాయకులు శ్రీ బలివాడ వరప్రసాద్ నియమితులైనారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



4) విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ తో బలివాడ సత్యారావు కలిసిన సందర్భంగా మన సమస్య లపై మాటాడుతూ!

5) గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సేవా సంఘం




అధ్యక్షులు అక్కుమహంతి రాజా (నాగేశ్వరరావు) జనరల్ సెక్రటరి మానాపురం గౌరీశంకరరావు విశాఖ పార్లమెంట్ కన్వీనర్ బలివాడ సత్యారావు గాజువాక జీ వీ ఎం సీ 71 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు స్టేట్ మెంబర్ బాసంగి తిరుపతిరావు ఆధ్వర్యంలో కలిసి శిష్ట కరణ కుల సాధక బాధలను వివరించడం జరిగింది.ఇందులో భాగంగా కుల కార్పొరేషన్ గాజువాక శిష్ట కరణ సంక్షేమ సేవా సంఘం సామాజిక భవనం కోసం వల్లా శ్రీనివాసరావు గారికి వివరించడం జరిగింది.దీనికి వల్లా శ్రీనివాసరావు గారు స్పందిస్తూ తొందర్లోనే నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగుమంత్రి వెంకటేశ్వరరావు కరకవలస గౌరీ ప్రసాదరావు మణిపాత్రుని సత్యనారాయణ కూర్మన్నపాలెం అసోసియేషన్ సభ్యులు పి వీ ఎన్ మూర్తి, దాదిరావు వరప్రసాద్ వరలక్ష్మి వంశీ పట్నాయక్ పాల్గొన్నారు.

# కీర్తి కిరీటాలు

## అంతర్జాతీయ మానవ హక్కుల అధికారిగా శ్రీ జయదేవ్ నియామకం

రాజాం పట్టణానికి చెందిన మన శిష్టకరణం ప్రముఖులు, సీనియర్ న్యాయవాది శ్రీ రఘుపాత్రుని సీ హెచ్ జయదేవ్ ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ నందు హ్యూమన్ రైట్స్ అధికారిగా మరియు జీవిత కాల సభ్యులుగా నియమించారు. వీరు భువనేశ్వర్ కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డా. రఘుపాత్రుని భీమారావు గారి సోదరులు.







## విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కమిటీ సభ్యురాలు గా ప్రొ. శ్రీకన్యారావు ఎంపిక

10-06-2026న జరిగిన ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి కమిటీ సభ్యురాలిగా ఎంపికైన, నెల్లూరుకు చెందిన శిష్టకరణం విద్యాంసురాలు మరియు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ (నెల్లూరు) ఆచార్యులు అయిన ప్రొఫెసర్ కంటిమహంతి వెంకటలక్ష్మి శ్రీకన్యారావు గారిని మనం అభినందిద్దాం. వేదికపై ఆంధ్రప్రదేశ్ గౌరవనీయులైన గవర్నర్‌తో కలిసి ఆమెను చిత్రాలలో చూడటం ఎంతో ఆనందదాయకమైన సందర్భం.




## సంధ్య రూపొందించిన బుద్ధుని ఆవిష్కరించిన విమ్స్ డైరెక్టర్

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ రాంబాబు సంస్థ ప్రాంగణంలో ఆరు ఏనుగులతో చుట్టుముట్టబడిన బుద్ధుని శిల్పాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ శిల్పి చౌదరి సంధ్యా పట్నాయక్ ఈ నమూనాని రూపొందించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగం పూర్వ విద్యార్థి అయిన శ్రీమతి పట్నాయక్, నగరంలో అనేక కళాఖండాలను సృష్టించారు. ఆమె తరచుగా 'ది హిందూ' చిత్రకళా పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తుంటారు.




## నృత్య ప్రదర్శన లో శ్రీకాంత్ శిష్యుల చే అరుదైన విజయాల నమోదు

శ్రీకాకుళం నగరానికి చెందిన విఖ్యాత నాట్యాచార్యులు రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృంద సభ్యులు అరుదైన విజయాలను నమోదుచేశారు. దూరదర్శన్ జాతీయ ప్రసార కేంద్రం - న్యూ ఢిల్లీ, హైదరాబాద్ విభాగాలు సంయుక్తంగా కూచిపూడి, భరత నాట్య కళాకారులకు ప్రకటించిన గ్రేడ్ లను శ్రీకాంత్ శిష్యులు సొంతం చేసుకున్నారు. వీరిలో కూచిపూడి విభాగాన ఏ - గ్రేడ్ ను రామ కౌండిన్య సాధించి, అరుదైన రికార్డు సృష్టించారు. జిల్లాలలో ఇంతవరకూ ఎవరూ దూరదర్శన్ కు సంబంధించి ఏ - గ్రేడ్ సాధించిన వారు లేరు. ఈయన ఇదివరకూ కూచిపూడిలో దూరదర్శన్ అందించిన బీ హై గ్రేడ్, బీ గ్రేడ్ సొంతం చేసుకున్నారు.

అలానే భరత నాట్యం విభాగంలో బీ గ్రేడ్ పొందారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం సైతం అందుకున్నారు. ఇదే ఒరవడిలో రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్యులలో బీ గ్రేడ్ సాధించిన వారిలో డి. నేహా, డి. హిమబిందు, వి. శాస్విత ఉన్నారు. తన నృత్య సంస్థ శివశ్రీ నృత్య కళానికేతన్ నుండి ఇప్పటివరకూ పది బీ - గ్రేడ్ లు, ఐదు బీ - హైగ్రేడ్ లు, ఒక ఏ - గ్రేడ్ సాధించారని సంస్థ అధినేత రఘుపాత్రుని శ్రీకాంత్ తెలియజేశారు.



## చి. అఖిలేష్‌కు 'అమెరికన్ ప్రొటేజీ' గౌరవం

'అమెరికన్ ప్రొటేజీ ఇంటర్నేషనల్ కాన్సెర్టో కాంపిటీషన్ 2026' - న్యూయార్క్ లో సంగీత ప్రదర్శన విభాగంలో చి. అఖిలేష్ కుప్పిలి ద్వితీయ స్థానాన్ని సాధించి గౌరవాన్ని పొందారు. చి. అఖిలేష్, లాస్ ఏంజిల్స్‌కు చెందిన శ్రీ విజయశేఖర్ మరియు శ్రీమతి పద్మజ దంపతుల చిన్న కుమారుడు.









## ఎలెక్ట్రానిక్ కీ బోర్డు పై వెస్ట్రన్ మ్యూజిక్ ను అందించి గిన్నిస్ రికార్డు

గాజువాక కు చెందిన మన శిష్ట కరణం సభ్యులు శ్రీ అనంతపట్నాయకుని సంతోష్ రామస్వామి మరియు రెండో తరగతి చదువుతున్న వారి అబ్బాయి చి. ఆశిష్ లు ఇద్దరూ ఎలెక్ట్రానిక్ కీ బోర్డు పై వెస్ట్రన్ మ్యూజిక్ ను అందించి గిన్నిస్ రికార్డు లో చోటు సంపాదించుకున్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.


కీబోర్డుపై పట్టు.. 'గిన్నిస్'లో చోటు..

# కీర్తి కిరీటాలు


## తన పుస్తకాల ద్వారా సముద్రయానం, సంగీతం మరియు మనస్సులను అనుసంధానించిన శ్రీనివాస్ పట్నాయక్

కె. శ్రీనివాస్ పట్నాయక్ రచించిన రెండు ప్రచురిత రచనలను మీతో పంచుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఈ రెండు పుస్తకాలు ఆయన అనుభవం మరియు ఆలోచనలలోని విభిన్న కోణాల నుండి రూపొందించబడ్డాయి.

ఈ రెండు పుస్తకాలు ఆయన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి:

https://kspatnaik.com/books/#published-books




**ఓడ యజమానులు చేసే 7 ఖరీదైన తప్పులు**

షిప్పింగ్, ఓడల నిర్వహణ, నౌకల కార్యకలాపాలు మరియు సలహా రంగంలో ఆయనకున్న అనుభవం ఆధారంగా రూపొందించిన ఒక ఆచరణాత్మక సముద్రయాన పుస్తకం.

**నూతన ప్రపంచంలో పాత కరెన్సీ**

ఆధునిక జీవితంలో కర్మను అర్థం చేసుకోవడంపై ఒక ఆలోచనాత్మక పుస్తకం —దీనిని భయం లేదా మూఢనమ్మకంగా కాకుండా, ఒక నమూనాగా, పర్యవసానంగా, జ్ఞాపకంగా, బాధ్యతగా మరియు స్పృహతో కూడిన ప్రతిస్పందనగా చూడాలి.

పుస్తక ట్రైలర్:

https://youtu.be/SuVqIkRuYTY?si=FwIj1rm3QIIrLa_a

**రచయిత పరిచయం**

హైదరాబాద్‌కు చెందిన శ్రీ కె. నెహ్రూ పట్నాయక్ గారి కుమారుడైన శ్రీ కొట్టక్కి శ్రీనివాస్ పట్నాయక్ వృత్తిరీత్యా మెరైన్ ఇంజనీర్. ఆయన 2002 నుండి సింగపూర్‌లో నివసిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా తన వృత్తి ప్రస్థానంలో, ఆయన ఒక ఇంజనీర్‌గా సముద్రయానం చేయడం నుండి ఓడల నిర్వహణ, సముద్రయాన సలహా, నౌకల విలువ నిర్ధారణ, ఓడల అమ్మకం మరియు కొనుగోలు, చార్టరింగ్ సహాయం, మరియు సంబంధిత షిప్పింగ్ సేవల వరకు అనేక రంగాలలోకి అడుగుపెట్టారు.

సముద్రయాన పనులతో పాటు, ఆయనకు ఆధ్యాత్మికత, ఆత్మపరిశీలన, సంగీతం, మరియు సామాజిక భాగస్వామ్యం పట్ల కూడా ప్రగాఢమైన ఆసక్తి ఉంది. కోవిడ్ కాలంలో, ఆయన ఆన్‌లైన్ సంగీత సమావేశాల ద్వారా ఔత్సాహిక సంగీత ప్రియులతో మమేకమవ్వడం ప్రారంభించారు. ఇది తరువాత 'సమారోహ్' మరియు ఇతర సంగీత ఆధారిత సామాజిక కార్యక్రమాలుగా రూపుదిద్దుకుంది. ఆయన భజన్ క్లబ్బింగ్ సమావేశాలను కూడా నిర్వహిస్తారు. ఈ సమావేశాలలో, ప్రశాంతమైన మరియు అందరినీ కలుపుకొనిపోయే వాతావరణంలో, తరచుగా గిటార్ వాయిద్య సహకారంతో సాంప్రదాయ భక్తి గీతాలను పంచుకుంటారు.

అతని ప్రస్తుత వ్యక్తిగత కృషి సముద్రయానం, సంగీతం మరియు మనస్సు అనే మూడు విస్తృత రంగాలను ఏకం చేస్తుంది. రచన, మార్గదర్శకత్వం, సంగీతం మరియు ఆత్మపరిశీలన ద్వారా, పని మరియు జీవితంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే ముందు ప్రజలు మరింత స్పష్టతను ఎలా పొందగలరో అన్వేషించడానికి అతను ప్రయత్నిస్తాడు.

## CTU కాన్వకేషన్ లో సైన్ లాంగ్వేజ్ లో వివరించిన శ్రీమతి సుచిత్ర రావు

30-6-2026 నాడు విశాఖపట్నం నోవాటెల్ హోటల్ లో ఘనంగా జరిగిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ప్రథమ కాన్వకేషన్ లో గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము , గౌరవ కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మరియు గౌరవ రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ నారా లోకేష్ పాల్గొన్న కార్యక్రమం లో ముఖ్య అతిథులందరి విలువైన ప్రసంగాలను వినికిడి లోపం మరియు మూగ విద్యార్థులకు అర్థమైనట్టు సైన్ లాంగ్వేజ్ లో వివరిస్తున్న విశాఖపట్నానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల వాణి వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు మన శిష్ట కరణం ప్రముఖులు అయిన శ్రీమతి కంటిమహంతి సుచిత్ర రావు, మరియు ఆర్క్ (ORRC) స్వచ్ఛంద సంస్థ అధినేత శ్రీ డబ్బీరు సత్య ప్రసాద్ గారి టీమ్ మెంబర్. వీరు మన శిష్టకరణ జాతికి గర్వకారణం. వీరికి అభినందనలు తెలియజేద్దాం

https://www.youtube.com/live/kgPVFjkcBIg?si=diR8Id7g313IRGrd




## స్వప్న రాసిన అట్లాస్ ష్రగ్గెడ్ బట్ మదర్స్ వోంట్' పుస్తకావిష్కరణ

శ్రీకాకుళం ఇల్లీస్ పురం ద్వారకా నగర్ లో యుటిఎఫ్ సమావేశ మందిరంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో కేతవరపు స్వప్న రాసిన "అట్లాస్ ష్రగ్గెడ్ బట్ మదర్స్ వోంట్" అనే పుస్తకావిష్కరణ సభ జరిగింది. ప్రసిద్ధ రచయిత అట్టాడ అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పుస్తకంలో రచయిత్రి పురుషాధికత్యతను ప్రశ్నించింది అని వివరించారు.




స్వప్న కేతవరపు రచించిన 'Atlas Shrugged, But Mothers Won't.: Leadership, Endurance, and the Unpaid Work That Powers Society' (పేపర్‌బ్యాక్) పుస్తకం అమెజాన్‌లో కొనుగోలుకు అందుబాటులో ఉంది.

ఈ లింక్‌ను అనుసరించండి: https://amzn.in/d/0eisry2l

మన యువ రచయిత్రికి 'లేఖ' అభినందనలు తెలియజేస్తోంది.





## 'విశ్వభవిష్యత్ డైలీ' శ్రీ రమేష్ కి ఉత్తమ ప్రచురణకర్త అవార్డు




28-6-2026 నాడు మీడియా అవార్డ్స్ కమిటీ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం VMR-DA చిల్డ్రన్ ఎరీనా లో జరిగిన కార్యక్రమం లో బెస్ట్ పబ్లిషర్ అవార్డ్2026 ను మన శిష్ట కరణం ప్రముఖులు, విశ్వభవిష్యత్ దినపత్రిక మరియు ఎలెక్ట్రానిక్ మీడియా చైర్మన్ అయిన శ్రీ బలివాడ రమేష్ గారికి ప్రదానం చేశారు.వీరికి అభినందనలు

# సంపాదకీయం

## 'కాలం కాంచన తుల్యం...'

సమస్త శిష్టకరణ బంధుగణానికి " లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

నెల అవలోకనం లో ముందుగా విషాద సంఘటన చోటుచేసుకుంది. కులం కోసం పాటుబడే అజాతశత్రువు హరిబాబు గారిని కోల్పోవడం . అదీ చిన్న వయస్సులో. వారికి ముందుగా శ్రద్ధాంజలి తో. ఆయన అందరినీ కలుపు కుని పోవాలి అనే దృక్పథం తో. కులం లో మార్పు కోసం ఆలోచించేవారు..సామాజికంగా,రాజకీయము గా మనము ఎలా ఎదగాలి ,సఖ్యత , ఐక్యత ఎలా సాధించాలో చెప్పేవారు. అదే స్ఫూర్తి తో మనో అందరం కాలం తో పాటు సాగిపోదాము. .. కాలం ఎవరికోసం ఆగదు.

కాలం చాలా విలువైనది. 'కాలం కాంచన తుల్యం' అంటారు. అంటే కాలం బంగారంతో సమానం. ఇంతకంటే మంచి పోలికేముంది?

వ్యక్తి తన జీవితకాలంలో సమయ పాలన పాటించడం బట్టి అతని జీవితం ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి వృత్తిలో చేసే పనిని తగు సమయానికి పూర్తి చేయగలడం వలన అతని విలువ ఉంటుంది.

ఎంత ప్రతిభ ఉన్నా అవసరానికి ఉపయోగపడే విధంగా ప్రతిభ పద్ధ ప్రదర్శించ లేకపోతే ఆ ప్రతిభా పాట వాలు నిరర్ధక మే అంటారు.అందుకే సమయానికి పూర్తి చేసే చేతివృత్తికి విలువ ఎక్కువ.

వ్యక్తి గాని వ్యవస్థ గాని సమాజంలో అవసరాలు తీర్చడానికి సేవలందించే ప్రక్రియ పాటిస్తూ ఆ సేవలకు తగినంత రుసుమును వసూలు చేస్తూ ఉంటే సేవలు సమయానికి ఉపయోగపడితే సదరు వ్యవస్థపై కానీ సదరు వ్యక్తి పైన గాని సమాజంలో నమ్మకం ఏర్పడుతుంది. ఆర్థిక పురోగతిని కూడా కాలం సాధించగలదు.

బాల్యం యవ్వనం వృద్ధాప్యం మూడు కాలాలు మనిషి పై చాలా ప్రభావంతమైనవి.ఆ కాలాల్లో చేసిన పనుల ద్వారానే సామాజిక ఆర్థిక ఆరోగ్య విషయాలలో విజయం కాలం ప్రభావితం చేస్తుంది.

ఈ విధంగా కాలం వ్యక్తి జీవితం పై అనేక విధాలుగా ప్రభావం చూపగలదు. ఇది ఒక మాటగా ఉండవచ్చు ఒక సేవగా ఉండవచ్చు ఒక సాయంగా ఉండవచ్చు డబ్బులు గా ఉండవచ్చు ఎలాగైనా ఉండవచ్చు కానీ కాలం చాలా విలువైనది. అది మనం అర్థం చేసుకునే ఆచరించి ముందుకు సాగిపోవాలని ఆశిస్తూ...

"సమస్త శిష్టకరణ జన సుఖినోభవంతు:"

-జన్నుమహంతి వెంకట చంద్రబాబు

ప్రధాన సంపాదకులు లేఖ

సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక

# ముఖాముఖీ

## రాతలు గీతలు ఓంకార్

***చిన్నప్పటి బలమైన కోరికలు రూపు దిద్దుకుంటే....పిచ్చి గీతలు ఒక రూపాన్ని పొందితే...భావ వ్యక్తీకరణలో హాస్యం మిళితమైనపుడు....కార్టూన్లు గా ఉద్భవిస్తాయా? అవును అంటున్నారు ఈరోజు మన అతిథి. ఉద్యోగ బాధ్యతలు వేగాన్ని తగ్గించిన, పట్టు వదలని మక్కువతో తన అభిరుచిని కొనసాగించిన ప్రముఖ కార్టూనిస్ట్ జగ్గుమంత్రి ఓంకార్ మాటల్లో ఆయన ప్రయాణం గురించి తెలుసుకుందాం.***

***దయచేసి మీ విద్య మరియు వృత్తి గురించి మాకు తెలియజేయండి.***

నేను ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బి.ఇ. (మెకానికల్) పూర్తి చేశాను. ఆ తర్వాత, అదే కళాశాల నుండి కంప్యూటర్స్‌లో పి.జి. డిప్లొమా చేశాను. నా చదువు పూర్తయిన తర్వాత, విశాఖపట్నంలోని 'భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్'లో నాకు ఉద్యోగం వచ్చింది. నేను ఉద్యోగంలో చేరి క్రమంగా ఉన్నత స్థాయికి ఎదిగాను; నా 34 ఏళ్ల కెరీర్‌లో ప్రణాళిక, ఉత్పత్తి, కంప్యూటర్లు, నాణ్యత నియంత్రణ మరియు ప్రాజెక్టుల వంటి వివిధ విభాగాలలో పనిచేశాను. ఈ క్రమంలో నా బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించడంతో పాటు, సంస్థ అభివృద్ధికి గణనీయమైన కృషి చేశాను. దుర్గాపూర్, బొకారో, కోల్‌కతా, చెన్నై, నాగపట్నం, ముంబై మరియు తిరుచిరాపల్లి వంటి వివిధ ప్రాంతాలలో ప్రాజెక్ట్ మేనేజర్/కోఆర్డినేటర్‌గా పనిచేసి, ఆయా పనులను విజయవంతంగా పూర్తి చేశాను. నా సేవలకు గుర్తింపుగా నాకు BHPV మేనేజ్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. నేను BHPV (ప్రస్తుతం BHEL)లో మేనేజర్‌గా పదవీ విరమణ చేశాను.

***కార్టూన్లు గీయడంలో మీ ప్రయాణం గురించి మాకు చెప్పండి.***

నాకు చిన్నప్పటి నుంచి డ్రాయింగ్ అంటే చాలా ఇష్టం ఉండేది. స్కూలు దశలోనే చిన్న బొమ్మలు గీయడం ప్రారంభించాను. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు నిర్వహించిన డ్రాయింగ్ పరీక్షలు పాస్ అయ్యాను. అన్ని పుస్తకాలు, దినపత్రికలు చదివే వాడిని. అప్పట్లో వారమాస పత్రికల్లో వచ్చిన కార్టూన్ చూసి కార్టూన్ వేయాలని ప్రేరణ కలిగింది. ఆ విధంగా కార్టూన్లు గీయడం ప్రారంభించాను. నా మొట్టమొదటి కార్టూన్ 1980 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైనది. తదుపరి ఆంధ్రప్రభ ఆంధ్రజ్యోతి ఆంధ్ర భూమి స్వాతి వివిధ వార పత్రికల్లో నా కార్టూన్లుప్రచరించబడ్డాయి. 1982లో మనదేశంలో ఏషియన్ గేమ్స్ నిర్వహించినపుడు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన కార్టూన్ల పోటీలో నా కార్టూన్ కి వచ్చిన బహుమతిని శ్రీ శంకరాభరణం శంకర శాస్త్రి (జే.వి. సోమయాజులు) చేతులు మీదుగా హైదరాబాదులో అందుకున్నాను. 1981లో విశాఖ రోట్రాక్ట్ క్లబ్ వారు నిర్వహించిన కార్టూన్ల పోటీలో నా కార్టూన్ కి శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారు మొదటి బహుమతిని ఇచ్చారు. తరువాత రెండు దశాబ్దాల పాటు నా కార్టూన్లు అన్ని వార మాస పత్రికల్లో 5 వేలకు పైగా ప్రచురితమయ్యాయి. ఉద్యోగ పరంగా ఒత్తిడి టెన్షన్ కారణంగా కార్టూన్ల గీయడంలో కొంతకాలం విరామం తీసుకోవాల్సి వచ్చింది.



***మీరు అందుకున్న ఇతర బహుమతులు ఏమిటి?***

తనిశెట్టి రామారావు కార్టూన్ల పోటీలో విశిష్ట బహుమతి, సోమయాజుల శివరామయ్య హైమావతి స్మారక కార్టూన్ల పోటీలో ప్రత్యేక బహుమతి, భారతీయ జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ కార్టూన్ల పోటీలో ప్రథమ బహుమతి, జాగృతి వార పత్రిక నిర్వహించిన కార్టూన్ ల పోటీలో కన్సొలేషన్ బహుమతి, బాచి అవార్డు కార్టూన్ల పోటీలో జూరీ బహుమతి, తొరహతుల నాగేశ్వరరావు స్మారక పురస్కార కార్టూన్ల పోటీలో ప్రత్యేక అవార్డు, ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం నిర్వహించిన కార్టూన్ల పోటీలో ₹4,000 బహుమతి.

| | |
|---|---|
| తండ్రి | : దివంగత జె.వరప్రసాదరావు |
| తల్లి | : సువర్ణలత |
| భార్య | : విజయ |
| సోదరీమణులు | : శైలజ, వరలక్ష్మి, కరుణ, జ్యోతి |
| సోదరుడు | : శ్రీరామ్ పట్నాయక్ |
| స్వస్థలం | : రాజమహేంద్రవరం |
| స్థిరపడిన ప్రదేశం | : విశాఖపట్నం |

***లేఖపై మీ అభిప్రాయాలను తెలియజేయండి.***

సంపాదకీయం చాలా బాగుంటుంది. రాష్ట్రాల వారిగా మన కమ్యూనిటీ కి చెందిన వివిధ సాహిత్య, సంస్కృతిక, సామాజిక మరియు రాజకీయ విశేషాలను ఎప్పటికప్పుడు చక్కగా మన వాళ్ళు కందిస్తున్నారు. ఇది ఎంత శ్రమతో కూడుకున్న పనినో నాకు తెలుసు. లేఖటీం కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

***ఓంకార్ తన విజయానికి తన భార్య మరియు కుటుంబ సభ్యులందరినీ కారణం అని పేర్కొంటున్నారు. పిల్లలకు ఆసక్తి ఉంటే, వారికి కార్టూన్లు గీసే నైపుణ్యాలను నేర్పించడానికి అతను సిద్ధంగా ఉన్నారు. అతను తన కొన్ని కార్టూన్లను చూడటానికి అతను తన కొన్ని కార్టూన్లను చూడటానికి https://photos.app.goo.gl/VqKz5Yf6W9nfG3hb7***

***అనే లింక్‌ను పంచుకున్నారు. అతను ఎంతో ఆసక్తితో చేపట్టే పనులన్నింటిలోనూ అతనికి అంతా మంచే జరగాలని లేఖ కోరుకుంటోంది.***

--జె.వి. చంద్రబాబు ఇంటర్వ్యూ

--మంత్రి నరసింహారావు సంకలనం

# బహిరంగ వేదిక

## అమ్మ చేతి తరవాణి

తరవాణి అన్నమాట ఒక్క కరణాల కులములోనే ఎక్కువగా వింటాము. మిగతా జాతులు వారు గంజి, లేక పలుచని గంజి అంటారు.

తరవాణి అంటే, రాత్రి వండిన అన్నాన్ని వార్చినపుడు వచ్చిన గంజిలో రెండింతలు నీరు పోసి రాత్రి ఖర్చవ్వగా మిగిలిన అన్నాన్ని కూడా అందులోనే వేసి మూత పెట్టి మరుచటి రోజుకి ఉంచితే ఆ పలుచని గంజినే "తరవాణి" అంటారు.

మా ఊరిలో వేసవి కాలం వస్తే అమ్మ చేతి తరవాణికి మా ఊర్లో పెద్దలనిపించుకున్న కామందులు, దగ్గర్నుంచి మా ఊరి సర్పంచ్, ఆర్ఎంపీ డాక్టర్, మూలిక వైద్యులు, కూలీనాలిజనం, మా ఇల్లు దాటి వెళ్లే బాటసారులు అందరికీ అదొక చల్లని పానీ యం. వేసవి వేడికి గొంతుకలు తడిపే అమృతం. దాహాన్ని తీర్చే దాత మా అమ్మ. డొక్కా సీతమ్మ గారి లాంటి భోజన సత్రం కాకపోయినా దాహాన్ని తీర్చే చలువ పందిరి మా ఇల్లు. మా ఇల్లు కూడా పెంకుటిల్లు గానీ డాబా ఇల్లు గాని కాదు చలువు పందిరి లాంటి గడ్డితో నేయబడిన వరుసమూడు గదులు కలిగిన పూరిల్లు. అయినా చల్లని పందిరిలా, ఎందరు వచ్చినా, కాదు లేదు అనని చలువ పందిరి మా ఇల్లు. అమ్మ ఇచ్చిన తరవాణి త్రాగి సేద దీరి బాటసారులు ప్రయాణమయ్యేవారు. ఒక్కొక్కప్పుడు అమ్మవారికి ఆ తరవాణీలో కొంచెం అన్నం కూడా వేసి కూర లేకపోతే పిండి వడియమిచ్చేవారు.

"నోటితో లేదనకుండా చేతితో లేదనాలి" అని అమ్మ అనేవారు. దానికి అర్థం మరి లేదు అంటే వారు నిరాశ చెందుతారని, ఉన్న కొంచెం అయినా పెడితే దానితోనే సరిపెట్టుకుని తృప్తిగా వెళ్తారని అమ్మ భావన.

ఇదే మా ఇంటి తరవాణి చరిత్ర. ఇలాంటి తరవాణీలు మన కరణాల కులంలో ప్రతి పల్లెటూరులోనూ ఉండే ఉంటాయి ఆ రోజుల్లో. ఎందుకంటే కుల పట్టింపు ఎక్కువగా ఉండేది. ఎక్కువగా మన కులం వారు మరీపట్టించుకునేవారు.

నేను సర్వీసులో ఉన్నప్పుడు ఎలక్షన్ డ్యూటీ కి వెళితే అక్కడ ఉన్న కరణం గారి ఇంటికి మాత్రమే వెళ్ళేదాన్ని. ఎందుకంటే వారికి పార్టీలతో సంబంధం ఉండదు. ఆడవారు ఎక్కువగా ఉండేవారు. అప్పట్లో పల్లెటూరు నుండి వచ్చి చదువుకుని ఉద్యోగం చేస్తున్న నన్ను చూసి చాలా గౌరవించేవారు. ఇది ఆనాటి మర్యాద.

ఇది మన కరణాల తరవాణి చరిత్ర.

*రచన: రాయఘడ రాజేశ్వరి*

*ఊరు: విశాఖపట్నం.*

# ఆలంబన క్షేత్రం

## డా. రామన్ ఆశయాలకు అనుగుణంగా వైద్య సేవలు





సామాజిక సేవ ద్వారా వైద్య సేవలను పేదలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు జమునారాణి, డాక్టర్ కేవీఎస్ కళ్యాణ్ తెలిపారు. గాజువాక సాయి రామ్ నగర్ లో ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ కె. వి. రామన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక పరిసర ప్రాంతాల్లోని పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్, జమునారాణి మాట్లాడుతూ పేదలంటే ఎంతో అభిమానంగా భావిస్తూ వైద్య పరంగా వారికి మెరుగైన సేవలందిస్తూ అందరి హృదయాల్లో డాక్టర్ రామన్ చిరస్థాయిగా నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవలను విస్తరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నేత గౌస్, మౌనిక, బాలు ఆసుపత్రి సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మేమున్నాం సేవా సంస్థ చీరలు పంపిణీ

ది 29/06/26 కృష్ణాజిల్లా పెడన పట్టణం మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో బంటుమిల్లి రోడ్ జంక్షన్ లోని చలివేంద్రం మరియు రామలక్ష్మి వీవర్స్ కాలనీ మరియు రెండు మూడు వార్డులోని యువజన గ్రంథాలయం వద్ద సుమారు 100 లోపు చీరలు వృద్ధమహిళలకు, దివ్యాంగులు వారికి ఉచితంగా కొత్త కలంకారీ రిమార్క్ చీరలు పంపిణీ చేయడం జరిగింది.

మన సంస్థ సేవలు మెచ్చి కొంత మంది మహిళలకు ఆసరాగా అందించిన సహాయం చూసి దాతృత్వం చాటుకున్న కలంకారీ పారిశ్రామిక వేత్తను నిండు మనసుతో దీవించి ఆశీర్వదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ తో పాటు సభ్యులు కొలుకుల శ్యామ సుందర రావు, పుట్టిసపు పవన్ కళ్యాణ్, మేడక కిషోర్, వెంకన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు శ్రీనివాస్ వీణం తెలిపారు.



# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనకరాజు విరాళాలు

1) శ్రీకాకుళం, ద్వారకానగర్‌లోని 'ఖ్యాతి' వృద్ధాశ్రమంలో, సురేష్ పట్నాయక్ (అల్లుడు) స్వర్గస్థులై రెండు నెలలు పూర్తయిన సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది.




2) చిన కొంగరలో నూతనంగా నిర్మించిన శ్రీ సాయి భక్తిమండలి ఆలయానికి 10.000/- విరాళం.



## వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు

31-5-2026 నాడు వాకర్స్ ఇంటర్నేషనల్ 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆదిత్య వాకర్ ఫౌండర్ శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ శ్రీ హనుమంతు కూర్మారావు, విశిష్ట అతిథిగా జిల్లా పౌర సరఫరాల అధికారి జి సూర్య ప్రకాష్ రావు, గౌరవ అతిథిగా ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పి ఎల్ ఎన్ రాజుగారు, వాకర్స్ పూర్వపు గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్, సుగంధం సంజీవరావు, ఎస్ జోగి నాయుడు, వాకర్స్ 102 గవర్నర్ ఏ. తిరుపతిరావు, ఆదిత్య వాకర్స్ అధ్యక్షులు గౌరీ శంకర్, వివి రమణ, జి రాజగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

గౌరవ అధ్యక్షులు వండాన సిమ్మన్న పిఎంపి డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం పరీక్షలు నిర్వహించడం జరిగింది. 40 సంవత్సరాల వేడుక కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ అతిథులకు జ్ఞాపికలు అందించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు జాతీయ భీమ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ వందన సమర్పణ చేశారు.




## సత్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

పెడన పట్టణం శ్రీ వెంకటేశ్వర వైద్యశాల అధినేత డాక్టర్ వెంకటేష్ ఎండీ వారి జ్యేష్ఠ పుత్రిక తన్మయ సత్య శ్రీ పుట్టిన రోజు సందర్భంగా వారి ఆసుపత్రి చలివేంద్రం వద్ద వేసవి తీవ్రత దృష్ట్యా మజ్జిగ పంపిణీ సేవ కార్యక్రమం వాహన చోదకులకు పాదచారులకు ఆటోలో బస్సులలో ప్రయాణం చేయువారికి మజ్జిగ సరఫరా చేపట్టారు.




ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవా సంస్థ చైర్మన్ శ్రీనివాస్ వీణం, వారి మామగారు బండారులంక మస్తాన్ రావు వారి కుటుంబ సభ్యులు పాల్గొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

తన్మయ సత్యశ్రీ పుట్టిన రోజున అటుగా వెళ్లే ప్రజల దాహార్తి తీర్చడానికి మజ్జిగ పంపిణీ సేవ చేయడం శుభపరిణామమని డాక్టర్ గారి సేవలు కొనియాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలకు ఇటువంటి సామాజిక సేవలు అలవాటు చేయడం మంచి ఆలోచన అని ప్రజలు ఆ బిడ్డకు నిండు నూరేళ్ళు ఆయు ఆ రోగ్యాలతో వర్ధిల్లాలని దీవెనలు అందిస్తూ ఆశీర్వదించడం ఎంతో సంతోషదాయకమని శ్రీనివాస్ వీణం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ గ్రూప్ - 24వ ఈవెంట్

విశాఖపట్నం సిటీలో కరకవలస రమాదేవి, (లేట్) కె. సుధాకర్ గారి కుటుంబం, గత 30 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు. రమాదేవి గారికి ఇద్దరు పిల్లలు. అందులో అబ్బాయి చంద్రమౌళి కి 26 సంవత్సరాలు, అమ్మాయి లక్ష్మి లావణ్య కి 23 సంవత్సరాలు కలవు. కానీ విధి ఎంత వక్రీకరించిందో తెలియదు కానీ, కుమారుడు & కుమార్తె ఇద్దరూ కూడా మానసిక వికలాంగులుగా తయారయ్యారు. వీరిని చూసుకోవడం ఆమెకు చాలా కష్టంగా మారింది.

ఎంతలా అంటే కనీసం తిండి పెట్టడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే భర్త ఉన్ననాలు అతని నుంచి పెద్దగా సపోర్ట్ లేకపోవడం, మరలా భర్త మరణించిన తర్వాత పిల్లల యొక్క ఆలనా, పాలన చూడడం కోసం, మరియు వాళ్ళ యొక్క మందులు కొనడం కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలకు మందులు వేయకపోతే, వెంటనే హెల్త్ కండిషన్ లో మార్పు వచ్చి, సీరియస్ అవుతుంది.

ఆమె విశాఖపట్నం లో ఆయుష్ మాన్ భారత్, అనే గవర్నమెంట్ హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ లో క్లాస్ ఫోర్ ఎంప్లాయ్ గా పని చేస్తూ, పిల్లలను పోషిస్తున్నారు.

ఈ కుటుంబం యొక్క విషయాలను మన శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ గ్రూప్ అడ్మిన్స్ కి తెలియడంతో, వాళ్ళ ఇంటికి వెళ్ళి, వాళ్ల పరిస్థితి కళ్లారా చూసి ఎంతో చలించిపోయాము. ఏ కుటుంబానికి ఇటువంటి పరిస్థితి రాకూడదు అని అనుకున్నాం.



కరకవలస రమాదేవి గారు వారి పిల్లలు యొక్క పరిస్థితి వివరించి, వారి యొక్క పోషణ మరియు మందుల కోసం ఆర్థికంగా సహాయం చేయమని అడగగా, వెంటనే లిఫ్టింగ్ హ్యాండ్స్ తరపున సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గ్రూప్లో ఉన్న ప్రతి ఒక్కరు కూడా మానవతా దృక్పథంతో స్పందించి, రమాదేవి గారి కుటుంబాన్ని ఆదుకుంటారని ఆశిస్తున్నాం.

ఎప్పటిలాగే వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి మన అడ్మిన్ మేడం అయిన సంజుక్త పట్నాయక్ గారికి ఫోన్ పే/ గూగుల్ పే ద్వారా అమౌంట్ పంపించవలసిందిగా కోరుచున్నాము.

*- ఇట్లు అడ్మిన్స్.*

## ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ఘనత

విజయవాడ కు చెందిన చి ఈశ్వర్ చంద్ర సాయి ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ తోడ్పాటుతో తన MBA పూర్తి చేశాడు. తనకున్న వినికిడి లోపాన్ని, స్పీచ్ లోపాన్ని అధిగమించి ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు ఇతనికి మంచి ఉద్యోగం కూడా వస్తుంది. అభినందనలు, శుభాకాంక్షలు.

https://youtu.be/bHY4iwiFbnw?feature=shared

ఇంత చక్కని సంస్థ విశాఖపట్నం లో నడుపుతున్న మన శిష్ట కరణం సేవా తత్పరురాలు శ్రీమతి కంటిమహంతి సుచిత్ర రావు గారికి అభినందనలు.

ఈ వీడియో స్పూర్తిదాయకం గా ఉంది.తప్పక చూడండి.




## శ్రీ భాసూరి వెంకటరావు సేవా సంఘం చే వైద్య సహాయం

నా పుట్టినరోజు సందర్భంగా, గాజువాక శిష్ట కరణ నాయకులు శ్రీ బలివాడ సత్యారావు రిఫరెన్స్ ప్రకారం, ఊపిరితిత్తులు మరియు కడుపు ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీ పక్కి శేఖర్ పట్నాయక్ కి చికిత్స పొందుతున్న హాస్పిటల్ కి స్వయానా వెళ్ళి దాతల ద్వారా సేకరించిన మొత్తాన్ని అనగా రూ. 24,000.00 లు మా నాన్నగారు అయిన శ్రీ భాసూరి వెంకటరావు గారి పేరున పెట్టిన సేవా సంఘం ద్వారా ఇవ్వడం జరిగింది.



మానవతా దృక్పథం తో సహాయం చేసిన ప్రతి దాతకు పేరు పేరునా ధన్యవాదములు సదరు పేషెంట్ వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమములో అక్షయ హాస్పిటల్ డాక్టర్ కె వి ఎన్ గీతానంద్ పట్నాయక్ గారు, డాక్టర్ కళాకృష్ణన్ పట్నాయక్ గారు మరియు బెహరా యేహిణీష్ గారు పాల్గొన్నారు.

కేవలం 3 రోజులలోనే ఇంత పెద్ద అమౌంట్ ఈ భాసురి సేవా సంఘం మీద నమ్మకంతో సహాయం చేసిన ప్రతి దాతకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మీకు మీ కుటుంబ సభ్యులకు దేవుడు చల్లగా చూడాలని కోరుకుంటున్నాను.

"మానవ సేవయే మాధవ సేవ"

*- భాసురి శ్రీనివాసరావు, భాసురి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి.*

# సౌభ్రాతృత్వ పుట – ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ఐస్క తరుపున స్వర్గీయ హరిబాబు సంస్మరణ, శ్రద్ధాంజలి







ఆల్ ఇండియా శిష్ట కరణ అధ్యక్షులు శ్రీ DV కృష్ణారావు ఇచ్చిన పిలుపు మేరకు నాడు 25/06/2026 అందరివాడు విశాఖ జిల్లా శిష్ట కరణ కంచరపాలెం సంఘ organising సెక్రటరీ శ్రీ బలివాడ హరిబాబు గారి సంస్మరణ దిన సందర్భంగా సంతాప సభ సమావేశం వారి స్వగృహంలో జరిగింది. రాష్ట్ర, జాతీయ శిష్ట కరణ నాయకులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి హాజరై స్వర్గీయ హరిబాబు గారి చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి హరిబాబు గారు సంఘానికి చేసిన సేవలు, వారితో ఉన్న సాన్నిహిత్యం గూర్చి పలువురు నాయకులు కొనియాడారు. శిష్ట కరణ సంఘములో భారత దేశం నలుమూలలా మంచి పేరు తెచ్చుకుంటూ ఇంత చిన్న వయస్సులోనే చనిపోవడం మొత్తం శిష్ట కరణ సంఘానికి పెద్ద తీరని లోటు అని పలువురు నాయకులు వారి వారి ప్రసంగంలో తెలియపరచి వారికి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం AISKA గౌరవ అధ్యక్షులు శ్రీ బెహరా భాస్కరరావు గారి ఆధ్వర్యములో జరిగింది.

స్వర్గీయ బలివాడ హరి బాబు గారి సంతాప సభకు అఖిల భారత శిష్ట కరణం సంఘం (AISKA) పిలుపు మేరకు ఆ భగవంతుని సన్నిధిలో తన ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ తన పై ఉన్న అభిమానం తో అత్యధికంగా సుమారు 300 మంది కి పైచిలుకు విచ్చేసిన అభిమానులు,కుల భందువు లకు అఖిల భారత శిష్ట కరణం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.... అని కృష్ణారావు శిష్ట కరణం బెహరా భాస్కరరావు

ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా శిష్ట కరణ అధ్యక్షులు శ్రీ DV కృష్ణారావు గారు, శ్రీ బి ఆర్ యం పాత్రో , శ్రీ గొడబా ప్రభాకర్ దాస్ , శ్రీ జయబాబు , శ్రీమతి కూరాడ పావని , శ్రీ బగ్గం లాల్ పండిట్ విద్యాసాగర్, శ్రీ డి. నరేష్ పట్నాయక్ , శ్రీ సదాశివుని వెంకటేశ్వర రావు, శ్రీ సదాశివుని లక్ష్మణ రావు , శ్రీ కుప్పిలి గణేష్ ,, శ్రీ భాసురి శ్రీనివాసరావు , అనేక సంఘ నాయకులు మరియు కంచర పాలెం సంఘ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు అయినారు.

## పోలుమహంతి చే మూడు రాష్ట్రాల్లో సమావేశాలు





మన సంఘాన్ని మరింత బలోపేతం చేయడం మరియు మన OBC లక్ష్య సాధన కోసం "చలో ఢిల్లీ" కార్యక్రమ తేదీని ఖరారు చేయడం అనే ఉద్దేశంతో, ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులైన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఖరగ్‌పూర్ మరియు భువనేశ్వర్‌లలో సమావేశాలు నిర్వహించారు; ఈ సందర్భంగా ఆయన ఆయా రాష్ట్ర సంఘాల కార్యవర్గ సభ్యులతో (EC members) సమావేశమయ్యారు. తాజా సమాచారం ప్రకారం, 2026 జూలై 3న విశాఖపట్నంలో కూడా ఒక సమావేశం జరుగుతోంది.

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## తెలంగాణ సాహిత్య అకాడెమీ చే శరత్కవి కి ప్రశంస






తెలంగాణ ప్రభుత్వం వారి తెలంగాణ సాహిత్య అకాడెమీ సౌజన్యంతో యు & మి సంస్థ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనం ఒక వినూత్న అంశమైన "మనోవైజ్ఞానికం"పై 26-6-2026న జరిగింది. అందులో పాల్గొని ప్రశంసలందుకున్న శరత్కవి శ్రీ డబ్బీరు వెంకటరమణ మూర్తి.

ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన ప్రముఖ సాహితీవేత్త శ్రీ నందిని సిధారెడ్డి గారి ద్వారా కవి సమ్మేళన సన్మాన పురస్కారం

## హైదరాబాద్‌లో డా. భీమారావు





2016 జూన్ 27న హైదరాబాద్‌లో, 'ఆల్ ఇండియా సిష్టకరణం అసోసియేషన్' అధ్యక్షుడు శ్రీదేవి కృష్ణారావు మరియు ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ (ప్రొఫెసర్) రఘుపత్రుని భీమారావు మరియు శ్రీమతి ఆశలతలను సత్కరించారు. ఈ గౌరవం పట్ల డాక్టర్ భీమారావు తన కృతజ్ఞతను తెలియజేశారు.

2) హైదరాబాద్‌లోని 'ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా' (ESCI) ఉత్తర ద్వారం వద్ద ఉన్న సెక్యూరిటీ గది ప్రారంభోత్సవ శిలాఫలకంపై డాక్టర్ భీమారావు పేరు ముద్రించబడింది. మీ అందరికీ తెలిసినట్లుగానే, డాక్టర్ భీమారావు ESCI, హైదరాబాద్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ వరప్రసాద్ కు శిష్టకరణ ప్రముఖుల చే సన్మానం

1) శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన శ్రీ బలివాడ వరప్రసాద్ కు ఘన సన్మానం జరిగింది. రాష్ట్ర శిష్టకరణం ఉపాధ్యక్షులు, విశాఖపట్నం జిల్లా టిడిపి కన్వీనర్, పలు సేవా సంస్థల సభ్యులైన శ్రీ సత్య రావు బలివాడ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ తో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రముఖులు పాల్గొని శ్రీ వరప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బలివాడ శ్రీరామ్ మూర్తి, శ్రీ జాక శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు. రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా ఎన్నికైన వరప్రసాద్ ఆసుపత్రి అభివృద్ధికి రోగులకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాక్షించారు.



2) శిష్టకరణం సంఘ సలహాదారు మరియు SVD హోటల్ మరియు కన్వెన్షన్ హల్ అధినేత శ్రీ G. వెంకట మురళీ క్రిష్ణ ఆయనను మర్యాదపూర్వకంగా కలసుకొని దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం శిష్టకరణ సాధకార కమిటీ జిల్లా కన్వీనర్ శ్రీ సదాశివుని వెంకటేశ్వరరావు (చంటి), వరప్రసాద్ మాతృమూర్తి శ్రీమతి హేమలత పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి వినతి పత్రం



8-6-2026 నాడు విశాఖపట్నం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, మాజీ MLC అయిన శ్రీ PVN మాధవ్ (పోకల వంశీ నాగేంద్ర మాధవ్) ని మర్యాద పూర్వకంగా కలిసి మన శిష్ట కరణం ఓబీసీ గురించి, అలాగే ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పునరుద్ధరణ గురించి విన్నవించిన ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు మరియు ప్రథమ ఉపాధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా శిష్ట కరణం సంఘం అద్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు శ్రీ బలివాడ శివ కుమార్ పట్నాయక్. ఈ సందర్భంగా శ్రీ PVN మాధవ్ గారిని దుశ్శాలువ తో సత్కరించారు.

## జానీ మాస్టర్ చే చంద్రశేఖర్ కు, కేపి పట్నాయక్ కు "మన్యం రాజా" మూవీ ఐడి కార్డులు

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలోని అశోక్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన "మన్యం రాజా" చిత్ర ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమంలో జానీ మాస్టర్ చేతుల మీదుగా పార్వతీపురంకు చెందిన బెలగాం చంద్రశేఖర్ కు మరియు ఆర్ట్ డైరెక్టర్ శ్రీ రఘుపాత్రుని కృష్ణ ప్రసాద్ (కే. పి. పట్నాయక్) మూవీ ఐడి కార్డు అందజేశారు. ఈ సందర్భంగా బెలగాం చంద్రశేఖర్ మాట్లాడుతూ, తనకు "మన్యం రాజా" చిత్రంలో అవకాశం కల్పించిన జానీ మాస్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఐడి కార్డు అందుకోవడం తన జీవితంలో ఎంతో ఆనందకరమైన క్షణమని పేర్కొన్నారు.

"దేవుడు అందరి దగ్గరకు ప్రతిరోజూ రాలేడు కాబట్టి అమ్మను సృష్టించాడని అంటారు. అలాగే కళాకారుల కష్టాలను గుర్తించి వారికి అండగా నిలవడానికి భగవంతుడు జానీ మాస్టర్ గారిని సృష్టించాడేమో అనిపిస్తుంది. కొంతమంది తమ కోసం బతుకుతారు, కొంతమంది కుటుంబం కోసం బతుకుతారు, కానీ మన జానీ మాస్టర్ గారు కళాకారుల కోసం బతుకుతున్నారు. అందుకే ఆయన పేరు ఈరోజు ఎందరో కళాకారుల హృదయాల్లో నిలిచిపోయింది. ఆయన మన దగ్గర ఆస్తులు, అంతస్తులు ఏమీ అడగడం లేదు. కేవలం పంక్చువాలిటీ మాత్రమే అడుగుతున్నారు. షూటింగ్ సమయంలో నిర్ణయించిన సమయానికి వచ్చి మన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే చాలని చెబుతున్నారు. అందువల్ల కళాకారులందరూ సమయపాలన పాటిస్తూ జానీ మాస్టర్ గారికి సహకరించి, 'మన్యం రాజా' చిత్ర విజయానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, కళాకారులు పాల్గొని బెలగాం చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు. "మన్యం రాజా" చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## అనువంశీకంగా ఆలయం లో కళ్యాణ మహోత్సవం



కోటబొమ్మాళి గ్రామంలో అత్యంత పురాతన ఆలయం అయిన శ్రీ మల్లేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఈరోజు జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని అనువంశీకంగా జరిపిస్తున్న రఘుపాత్రుని.సర్వేశ్వరరావు దంపతులు తో పాటు భాసూరి. విజయభాస్కర్ దంపతులు చేత గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ సుసరావు గణపతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల.రాధా కృష్ణ మరియు ఆలయ అర్చకులు , గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సింహగిరి విద్యా సంస్థల ఆధ్వర్యం లో యోగాంధ్ర



20-6-2026 శనివారం నాడు యోగాంధ్ర వారోత్సవాలలో భాగంగా విజయనగరం కె ఎల్ పురం లోని సింహగిరి విద్యా సంస్థల ఆధ్వర్యం లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సంస్థల అధినేత మరియు ప్రముఖ సంఘ సేవకులు, శిష్ట కరణం ప్రముఖులు శ్రీ మురహరిరావు సింహగిరి పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు, సిబ్బందికి యోగా విశిష్టతను గురించి యోగా గురువు శ్రీ సాలూరు చక్రధర్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఃరందరి చేత యోగాసనాలు వేయించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## శిష్టకరణ సీనియర్ నాయకులకు ఆత్మీయ పలకరింపు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శిష్టకరణ సంఘం సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య, ఆర్థిక క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా యలమంచిలి శిష్టకరణ సంఘం పూర్వ అధ్యక్షులు శ్రీ శేఖరమహంతి సత్యనారాయణ (సాయిబాబా) మాస్టారు ని యలమంచిలిలోని వారి స్వగృహంలో, అలాగే యలమంచిలి తాలూకా అధ్యక్షులు శ్రీ నాగుమంత్రి పాఠక్* ని కలువలపల్లి గ్రామంలోని వారి నివాసంలో రాష్ట్ర గౌరవ సలహాదారు *శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ (ఆర్క్) , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మానాపురం గౌరీశంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అలాగే శ్రీ నాగుమంత్రి పాఠక్ గాకి జరిగిన శస్త్రచికిత్సకు సంబంధించి *ముఖ్యమంత్రి సహాయనిధి* ద్వారా ఆర్థిక సహాయం త్వరలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి అవసరం వచ్చినా ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ సత్యరావు*, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శ్రీమతి గర్భం విజయలక్ష్మి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మహేంద్ర నాథ్ పట్నాయక్, శిష్టకరణ నాయకులు శ్రీ బలివాడ శ్రీరామమూర్తి, శ్రీ డబ్బీరు రజనీకాంత్ పాల్గొన్నారు

# సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర

## దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ

యంత్ర ఇండియా లిమిటెడ్ యూనిట్ ఆయుధ నిర్మాణి అంబర్‌నాథ్ OFE ద్వారా దివ్యాంగుల కోసం ఉచిత సహాయక పరికరాల పంపిణీ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్డినెన్స్ క్లబ్ వెస్ట్, ఆయుధ నిర్మాణి అంబర్‌నాథ్‌లో జరిగింది. ఈ ప్రాజెక్ట్‌ను ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ALIMCO సహకారంతో నిర్వహించారు. ప్రారంభ పంపిణీ శిబిరంలోనే 195 మంది దివ్యాంగులకు పరికరాలు ఉచితంగా ఇచ్చారు.

ప్రాజెక్ట్ లక్ష్యం: యంత్ర నిర్మాణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీవీ రావు గారు చెప్పిన దాని ప్రకారం - ఈ CSR ప్రాజెక్ట్ దివ్యాంగుల జీవితాన్ని మరింత సులభంగా, గౌరవప్రదంగా, ఆత్మనిర్భరంగా మార్చేందుకు ఉద్దేశించబడింది. ఇది సామాజిక సమ్మేళనం దిశగా ఒక ముఖ్యమైన అడుగు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిష్టకరణ ప్రముఖులు బీవీ రావు, WWA అధ్యక్షురాలు AISKA EC మెంబెర్ డా. బి. సుజాత, ఫ్యాక్టరీ GM టీబీ దేశ్‌ముఖ్, GM నరేంద్ర సింగ్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది.




# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## తిలక్ భభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వాగత కార్యక్రమం

16 జూన్ 2026న కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం తిలక్ భారతి ఇ.ఎం. స్కూల్, గొండ్వారాలో ఒక మరపురాని, ఆనందభరితమైన సందర్భంగా నిలిచింది. వేసవి సెలవుల అనంతరం, విద్యార్థుల ఉల్లాసభరితమైన నవ్వులు, ప్రకాశవంతమైన చిరునవ్వులు, అపారమైన ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణం మళ్లీ జీవంతో నిండిపోయింది. వారి రాకతో పాఠశాలలోని ప్రతి మూల విద్య, ఆశ, ఆనందాలతో నిండిన ఉత్సాహభరిత వాతావరణంగా మారింది.

ప్రిన్సిపాల్ శ్రీమతి ఆర్తి పట్నాయక్ గారు మరియు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థులను హృదయపూర్వకంగా, ఆత్మీయంగా స్వాగతించారు. పిల్లలు తమ సహపాఠులు, గురువులతో మళ్లీ కలుసుకోవడంతో వాతావరణం ఉత్సాహంతో నిండిపోయింది. వారు మరో సమృద్ధిగల విద్యా సంవత్సరం, వ్యక్తిగత అభివృద్ధి కోసం ఆసక్తిగా ఎదురుచూశారు. ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను ఉత్సాహపరిచే మాటలతో ఉద్దేశించి, క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, మరియు జ్ఞానపిపాస ద్వారా ఉత్తమతను సాధించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భానికి మరింత గౌరవం, ప్రాధాన్యతను జోడిస్తూ, పాఠశాల యొక్క కొత్త బహుళోపయోగ హాల్ సంప్రదాయ పూజతో ఘనంగా ప్రారంభించబడింది. పవిత్రమైన ఆచారాలు, ప్రార్థనలు, దివ్య ఆశీర్వాదాల మధ్య, మొత్తం పాఠశాల కుటుంబానికి శ్రేయస్సు, జ్ఞానం, విజయాలను ఆహ్వానించాయి. ఈ ప్రారంభోత్సవం కేవలం ఒక కొత్త సదుపాయం ప్రారంభాన్ని మాత్రమే కాకుండా, సృజనాత్మకత, సహకారం, సమగ్ర అభివృద్ధికి అనేక అవకాశాల ఆరంభాన్ని కూడా సూచించింది.

కొత్తగా ప్రారంభించబడిన ఈ హాల్, పాఠశాల ఉత్తమత వైపు సాగుతున్న ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇది విద్యా సెమినార్లు, సాంస్కృతిక వేడుకలు, వర్క్‌షాప్‌లు, పోటీలు, మరియు అనేక సహపాఠ్య కార్యక్రమాలకు చురుకైన వేదికగా సేవలందిస్తుంది. విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవడానికి, ప్రదర్శించడానికి ఇది ఒక ప్రేరణాత్మక వేదికగా నిలుస్తుంది.

ఆ రోజు సంప్రదాయం, వేడుక, మరియు పునరుత్సాహభరిత ఆశయాల అందమైన సమ్మేళనంగా నిలిచింది. విద్యార్థుల ఉత్సాహభరిత శక్తి, ఉపాధ్యాయుల అంకితభావంతో కలిసి, నాణ్యమైన విద్యను అందించడంలో మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించడంలో పాఠశాల యొక్క అచంచల నిబద్ధతను ప్రతిబింబించింది.

మరో ఆశాజనక విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా, తిలక్ భారతి ఇ.ఎం. స్కూల్, గొండ్వారా అనేక జ్ఞాపకాలను సృష్టించడానికి, కొత్త మైలురాళ్లను సాధించడానికి, మరియు ప్రతి విద్యార్థిని గొప్పగా కలలు కనడానికి, ఉత్సాహంతో నేర్చుకోవడానికి, ఆత్మవిశ్వాసం, కరుణ, బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగడానికి శక్తివంతం చేయడానికి ఎదురుచూస్తోంది.

2026–27 విద్యా సంవత్సరం తిలక్ భారతి కుటుంబంలోని ప్రతి సభ్యునికి విద్య, విజయం, ఆవిష్కరణ, మరియు అంతులేని సాధనలతో నిండిపోవాలని ఆకాంక్షిస్తున్నాము







# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## 7వ ప్రపంచ తెలుగు మహాసభల లో శిష్టకరణాలు

1) ఆదికవి నన్నయ గా ఉమాకవి

శ్రీశ్రీ కళావేదిక శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ భోగెల ఉమామహేశ్వరరావు (ఉమా కవి) 7వ మహా ప్రపంచ తెలుగు మహాసభలలో రాజమహేంద్రవరంలో గైట్ ఇంజనీరింగ్ కాలేజీ లో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, అంతర్జాతీయ సమన్వయకర్త పార్థసారథి, ఆధ్వర్యంలో జరుగుతున్న మహాసభలలో శ్రీకాకుళం శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్, సాహితీ చైతన్య కిరణాల అధ్యక్షులు భోగెల ఉమామహేశ్వరరావు ఆదికవి నన్నయ్యగా వేషధారణ ఎంతగానో అలరించింది.

ఈ సందర్భంగా శ్రీకాకుళం నృత్య దర్శకురాలు నీరజా సుబ్రమణ్యం శిష్య బృందం నృత్య ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. 20మంది శిష్య బృందం చే మిర్చి ప్రదర్శనలు చేస్తూ నన్నయ్య వేషధారణగా వేసిన ఉమా కవి కూడా ప్రదర్శించడం జరిగింది. ఉమా కవిని, నీరజా సుబ్రహ్మణ్యం శిష్య బృందాన్ని పలువురు కళాకారులు అభినందించారు

ఈ మహా సభలలో శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు మణి పాత్రుని నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ముట్నూరు ఉపేంద్ర శర్మ,, కార్యదర్శి చాడ శ్రీనివాసరావు,, ఉపాధ్యక్షులు ఇద్ది పాపయ్య, కార్యదర్శి ఐ ఎన్ డి ప్రసాద్, వాడాడ శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా మహిళా అధ్యక్షురాలు, గాయకురాలు పల్లె తేజ లక్ష్మి, అన్నమయ్య సంకీర్తన గాయకులు, విశ్రాంత స్టేట్ బ్యాంక్ అధికారి ఉమామహేశ్వరరావు, పి. దేవానంద్, రంగాలంకరణ చేసిన పైడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

2) 7 వ ప్రపంచ తెలుగు మహాసభల వేదికన జూన్ 6 వ తేదీన రాజమహేంద్రవరం, గ్లోబల్ తెలుగు యూనివర్సిటీలో పట్నాయకుని రామకృష్ణారావు (రామతాత) కు జరిగిన సన్మానం

3) ఏడవ ప్రపంచ తెలుగు మహాసభలో మణిపాత్రునికి ఘనంగా సన్మానించారు ఇది 1000 వ సన్మానమని నాగేశ్వర రావు తెలిపారు.



## స్వర్గీయ హరిబాబు పై కవిత సంకలనం


కలం స్నేహితులు సభ్యులు కీ శే బలివాడ హరిబాబు మరణానంతరం వారిని తలచుకుంటూ రాసిన 45 పేజీల 20 కి పైగా ఎలిజి లు (విషాద కవితలు) సంకలనం గా తయారుచేశారు సదాశివుని లక్ష్మణరావు. ఆ సంకలనం మన ఐక్యవేదిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం జరిగింది.




## కొత్త పుస్తకాల ఆవిష్కరణ

1) 10-6-2026 నాడు కళాభారతి బొబ్బిలి లో జరిగిన ఒక కార్యక్రమం లో కవి ఇళ్ల మురళీధరరావు గారి కొత్త పుస్తకాలు మా ఊరి శతకం మరియు వర్ణమాల లను ఆవిష్కరించిన ముఖ్య అతిథి గౌరవ బొబ్బిలి నియోజకవర్గ MLA శ్రీ బేబీ నాయన గారు మరియు మరొక ప్రత్యేక అతిథి శిష్ట కరణం కవయిత్రి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు, డా L బుల్లయ్య కాలేజీ, విశాఖపట్నం శ్రీమతి గొడబ మాలతి గారు. వీరికి అభినందనలు.







## చిత్ర కవితలు – జూన్ 2026

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. జూన్ - 2026 నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*



బడి తెరిచారోచ్





# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సందీప్ బాబు |
| ఇంటిపేరు | కుప్ |
| తండ్రి పేరు | కె. ప్రసాద్ రావు |
| గోత్రం | పూలికేశ్వర |
| పుట్టిన తేది | 12-Dec-1991 |
| నక్షత్రం | శతబిష |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి కేప్‌జెమిని |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | వెంకట సాయి అఖిల్ |
| ఇంటిపేరు | కంటుమంత్రి |
| తండ్రి పేరు | కె. వి. ఎస్. ఎల్. ఎన్. పాత్రో |
| గోత్రం | కౌస్త |
| పుట్టిన తేది | 11-Nov-1997 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5'10" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి నోవార్టిస్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | M.PHRAM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | శరత్ చంద్ర పట్నాయక్ |
| ఇంటిపేరు | చంద్రమహంతి |
| తండ్రి పేరు | సి.హెచ్. ముకుంద రావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 23-Dec-1992 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5'10" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి బార్క్లేస్ బ్యాంక్ |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | లక్ష్మి పూజిత |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | పి.వి.వి.సత్యనారాయణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 29-Oct-1997 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి సాఫ్‌వేర్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | పల్లవి పట్నాయక్ |
| ఇంటిపేరు | అరసాద |
| తండ్రి పేరు | ఎ. వీర వెంకట |
| గోత్రం | మౌద్గల్య |
| పుట్టిన తేది | 19-May-2000 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి E - కర్న్ కో. |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | PG DIPLOMA IN |
| ప్రాధాన్యత | శాకాహారి లేదా మాంసాహారం పట్ల కనీస ఆసక్తి లేనివారు |

| | |
|---|---|
| పేరు | నీలిమ |
| ఇంటిపేరు | మణపురం |
| తండ్రి పేరు | ఎం. ఉమామహేశ్వరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 23-Feb-1984 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి అసెంట్ కళాశాల |
| పనిచేసే స్థలం | విశాఖపట్నం |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సంతోషి రాజేశ్వరి దేవి |
| ఇంటిపేరు | వాలిసాలా |
| తండ్రి పేరు | దివంగత దుర్గా ప్రసాద్ రావు. |
| గోత్రం | వాలిసాలా |
| పుట్టిన తేది | 16-May-1986 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఐబిఎం |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | ఉద్యోగి. మద్యం, ధూమపానం చేయని వారు. |

| | |
|---|---|
| పేరు | హరిత |
| ఇంటిపేరు | రాజమహంతి |
| తండ్రి పేరు | ఆర్. మురళీప్రసాద్ రావు |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 24-Aug-1986 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఇసిసి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | GRADUATE |
| ప్రాధాన్యత | 2వ వివాహం, 10 సం.ల ఆడపిల్లకు సమ్మతి. |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# వ్యవస్థాపక సీమ

## బెతెస్త శ్రీకాకుళం ఫిజియో కేర్ & డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్

మానవ దైనందిక యాంత్రిక జీవితంలో సమయభాను లేక ప్రతి దినం ఉద్యోగ ధర్మములో మానసిక ఒత్తిడి గురవుతూ, ఎన్నో రుగ్మతలు తో బాధపడుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో నేడు వివిధ వైద్య విధానాల్లో నయాము కాను రోగాలకు శారీరిక (ఫిజియోథెరపీ) అభ్యాస చికిత్స విధానం.. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ శ్రీకాకుళం జిల్లా ప్రజానీకానికి పరిచయం చేశారు.

1995. నుండి జిల్లాలో ప్రథమ ఫిజియోథెరపీ సెంటర్ అని ప్రారంభించి ఈ మూడు దశాబ్దాలలో కాలంలో వేలాది మంది రోగులకు పక్షవాతం, పోలియో, నరములు బలహీనత, మూతి వంకర పోవడం వ్యాధిగ్రస్తులకు చక్కటి ఫలితాలు ఇస్తూ సేవలు అందించారు. ముఖ్యముగా నేటి సమాజంలో యువత వృద్ధులు మెడ, నడుము, కీళ్ల నొప్పులు సయాటికా వ్యాధులతో ఉన్నవారికి & ఆర్థోపెటిక్ పోస్ట్ ఆపరేటివ్ రోగులకు ఫిజియోథెరపీ చక్కటి ఫలితాలు ఇస్తుంది. అలాగే ఎముకలు ఆపరేషన్ తరువాత సిమెంట్ కట్టు వేసిన తర్వాత ఫిజియోథెరపీ చేసినచో మంచి ఫలితాలు వచ్చి నయమవుతాది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీర్ఘకాలంగా మంచం మీద ఉండి నడవలేని స్థితిలో ఉండి తిమురులు& నొప్పులకు, శరీర దూడత్వం లేని వారికివారికి, ఫిజియోథెరపీ చికిత్స విధానం దివ్య ఔషధం గా ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, ప్రతి పౌరుడు ఫిజియోథెరపీ పట్ల అవగాహన పెంచుకోవాలని, ఈ ఫిజియోథెరపీ సంస్థలో ఆయనతోపాటు ఆయన కుమార్తె డాక్టర్ బగ్గాం వినీల బాయ్ పట్నాయక్ సేవలందిస్తున్నారు.

ఫిజియోథెరపీతోపాటు డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ గత 30 సంవత్సరాలు నుండి సమాజ సేవలో ఉంటూ, ది ఫ్రెండ్ ఆఫ్ ది ఎర్త్ వాలంటరీ ఆర్గనైజేషన్, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యుదయ కొరకు తనవంతు కృషి చేయుచున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ జీవిత సభ్యుడుగా& ఆలిండియా హ్యూమన్ రైట్స్. కార్యవర్గ సభ్యుడిగా, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల్లో క్రియాశీలకు పాత్ర పోషిస్తున్నారు. ఈ 30 సంవత్సరాల బెతెస్తశ్రీకాకుళం ఫిజియో కేర్ సేవలు పొందిన రోగులకు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

బీసీ సాధనలో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సహకారం కొరకు ధర్మాన ప్రసాదరావు ద్వారా శిష్టకరణం వెనుకబడిన కులాల్లో చేర్పించుటకు డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ కృషి చేశారు. అఖిలభారత శిష్టకరణ కార్యదర్శిగా ఓబీసీ సాధనలో నిరంతరము తన కుల పెద్దలతో సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో ఓ బి సి సాధించడానికి పలుమార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కలిసి తమ జాతి వెనుకబడిన వర్గములో చేర్పించాలని వినతి పత్రాలు అందజేయడం జరుగుచున్నది.



## ముంబై కుల్ఫీ




వైజాగ్ రాంనగర్ లో మెయిన్ ఔట్లెట్ (రాంనగర్ SBI దాటాక కొంచెం ముందుకువెళితే కనిపిస్తుంది) ఉంది. ఇదికాకుండా ఇంకా 7 ఔట్లెట్ లు వైజాగ్ లో ఉన్నాయి. ఈ ముంబై కుల్ఫీ మనవారిదే. అటువెళ్లినట్లయితే తప్పక టేస్ట్ చెయ్యండి. వేసవి తాపం నుండి ఉపశమనం కూడా పొందండి.

ఇది మన శిష్ట కరణం ఎంటర్ప్రెన్యూర్ శ్రీ డబ్బీరు విజయ్ శంకర్ గారు కొత్తగా స్టార్ట్ చేశారు.

ముంబై కుల్ఫీ ని ప్రోత్సహిద్దాం.

# ప్రతిభాస్థలి

## స్వర (చిత్ర) నీరాజనం- రాహూల్ అద్భుత చిత్రం

2న ఇళయరాజా జన్మదినోత్సవం: రాహూల్ అద్భుత చిత్రం. ప్రముఖ సంగీత దర్శకుడు, పద్మవిభూషణ్ "ఇసై జ్ఞాని"ఇళయరాజా 83వ జన్మదినోత్సవం అలాగే ఆయన సంగీత స్వర్ణోత్సవాన్ని (1976-2026) పురస్కరించుకొని శ్రీకాస్వర్ణోత్సవాన్ని (దిన రాహుల్ వాడాడ గీచిన ఓ అద్భుత చిత్రం ఆకట్టుకుంటుంది. ఒకే షీట్ పై 22/24 సైజులో కలర్ పెన్సిల్లు, చార్కోల్ తో వేసిన 50 ఇళయరాజా సూక్ష్మ చిత్రాలు వీక్షకుల ప్రశంసలను పొందడం ఖాయమని చెప్పవచ్చు. ఇదే షీట్ పై సీతాకోకచిలుక చిత్రాన్ని గీచి వాటి రెక్కల లో ఇళయరాజా సంగీత ప్రస్థానాన్ని రేఖామాత్రంగా తీర్చిదిద్దారు.

రాహూల్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో పురస్కారాలు పొందారు. పక్షుల వెంట్రుకలపై శ్రీనివాస కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం, శ్రీకృష్ణ రాసలీల ఘట్టాలతో పాటు సింహాద్రి అప్పన్న, ఈశ్వరుడు, వినాయకుడు తదితర చిత్రాలు వేశారు. అలాగే స్వామి వివేకానంద, భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ చిత్రాలను పక్షివెంట్రుకల పై అపురూపంగా వేశారు.పాఠశాలల గోడల పై ఎన్నో విద్యా సంబంధిత చిత్రాలను వేసి ప్రశంసలు పొందారు.

గత రెండు దశాబ్దాలుగా లలితకళలల్లో ఒకటైన చిత్రలేఖనానికి విశిష్ట సేవలందిస్తున్నారు. ఆయా రచయితల పుస్తకాలకు ముఖచిత్రాలు వేసి కళా ప్రియుల హృదయాలను దోచుకుంటున్నారు. బియ్యపు గింజలపై సయితం చిత్రాలను వేసి తన సత్తా చాటుకుంటున్నాడు. అమెరికా బుక్ ఆఫ్ వరల్డ్, రావా బుక్ ఆఫ్ వాల్ రికార్డ్స్, ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్, గ్రేట్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, గిన్నీస్ బుక్ లో స్వర్ణ పతకం సాధించాడు.ఈ రికార్డులలో సముచిత స్థానం పొందాడు. పక్షుల వెంట్రుకలపైన, బియ్యపు గింజలపై వేసిన చిత్రాలకు గాను ఈ అవార్డులను సొంతం చేసుకున్నాడు.

గత ఏడాది డిసెంబర్ 30న విశాఖపట్నం చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాహుల్ కు వడ్డాది పాపయ్య స్మారక పురస్కారాన్ని నిర్వాహకులు సుంకరి చలపతి రావు చేతుల మీదుగా ప్రదానం చేశారు.వడ్డాది గీచిన వందలాది చిత్రాలను సూక్ష్మీకరించి అందంగా తీర్చిదిద్దిన సంగతి తెలిసిందే.




కాగా గత ఏడాది కూడా ఇళయరాజా పుట్టినరోజు సందర్భంగా ఆయన సూక్ష్మ చిత్రాలను మొబైల్ సిమ్ కార్డులపై వేసి మరో చరిత్రను సృష్టించారు. ఈ చిత్రాలకు ఒకేసారి ఏడు ప్రపంచ రికార్డులు లభించడం వెనుక రాహుల్ ప్రతిభా పాటవాలేమిటో స్పష్టం చేస్తోంది.

జీనియస్ చార్మ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (తమిళనాడు), వరల్డ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (తమిళనాడు), సెంట్రల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (స్పెయిన్), తెలంగాణ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ప్రెస్టేజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుండి మూడు (ఉత్తరప్రదేశ్) గ్రహించారు.

## ధర్మారావు భక్తి కళ









## యూ ట్యూబ్ సినిమాలో నవరస చంటి

శ్రీ బండలుప్పి రాంప్రసాద్ నవరస చంటి గా సినీ పరిశ్రమ లో సుపరిచితులు. యూట్యూబ్ లో జూన్లో విడుదలైన జనని అనే ఇండిపెండెంట్ చిత్రంలో ఆయన యాక్టింగ్ చేసి అలరించారు.





# ప్రతిభాస్థలి

## కె. పి. పట్నాయక్ సజీవ చిత్రలేఖనం

ఆయిల్ పెయింటింగ్, వాటర్ కలర్స్, నాచురల్ కలర్స్ కూడా వాడుతూ సజీవ కళ ఉట్టిపడేలా చిత్రలేఖనం చేసే శ్రీకాకుళం కు చెందిన శ్రీ కృష్ణప్రసాద్ పట్నాయక్.











# ప్రతిభాస్థలి

## కథ మంచికే...

శ్రీమతి బాలదారి నాగశ్రీ దర్శకత్వం వహించిన చిత్రం “కథ మంచికే” ట్రైలర్ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.

నాగశ్రీ బాలదారి 15 లఘు చిత్రాలకు దర్శకత్వం వహించారు. వివిధ అంశాలకు సంబంధించిన అనేక షాట్స్ ని స్వయంగా తయారుచేసి యూట్యూబ్ ఇన్స్టాల్ లో రిలీజ్ చేశారు. స్వయంగా ఈమె కూచిపూడి కళాకారిణి, వృత్తిపరంగా ఉపాధ్యాయురాలు ఈమే రాసిన ఊహల ఊసులు, ధ్యానమా? ధ్యానస్థితా? అనే పుస్తకాలు ప్రచురితమయ్యాయి. విద్యార్థుల మానసిక వికాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా క్లాసులు నిర్వహిస్తారు. సనాతన ధర్మ ప్రచారం కోసం ఆమె వివిధ గ్రామాలు పర్యటిస్తూ ఉంటారు మానవతా విలువలకు ప్రాధాన్యత ఇస్తూ కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ఆమె భాషణలు కొనసాగుతాయి.

తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో వివిధ షార్ట్ ఫిలిం పోటీలలో ఉత్తమ నిర్మాతగా, దర్శకురాలిగా, నటిగా, రచయితగా అవార్డులు చే చిక్కించుకున్నారు. ఆస్ఫూర్తితోనే చలనచిత్ర నిర్మాణానికి ముందంజ వేశారు. మా ఏపీలో "కత మంచికే " సినిమా పేరును నమోదు చేశారు. మా ఏపీ అధ్యక్షులు మరియు డైరెక్టర్ దిలీప్ రాజా గారు ఆంధ్ర తెలంగాణ విభజన తర్వాత ఆంధ్ర నుండి సినిమాకు దర్శకత్వం వహిస్తున్న తొలి మహిళా దశకురాలుగా పేర్కొన్నారు. ఆమెకు పూర్తి సహాయ సహకారాలు మా ఏపీ, అందిస్తుందన్నారు

విన్నుతన మైన ప్రేమ కథను ఒక దృశ్య కావ్యంగా తెరకెక్కించబోతున్నారు. సమాజానికి ఈ ప్రేమ కథ లోని మలుపులు ద్వారా సమాజానికి సందేశం అందించబోతున్నారు. ఆగస్టు రెండో వారంలో షూటింగ్ ప్రారంభమవుతుందని ఆమె తెలియజేశారు

https://www.instagram.com/reel/DYy8pvpT9RW/?igsh=MWRidGV4b3dha2F1Zw==



# భువన కరణం

## దివంగత హరిబాబుకి లేఖ బృందం నివాళులు

విశాఖ వాస్తవ్యులు, శిష్ట కరణ సంఘం ప్రముఖ నాయకులు, అందరి బంధువు లేఖ భూషణ శ్రీ బలివాడ హరిబాబు 15/6/26 ఉదయం స్వర్గస్తులు అయినారని తెలిసి దిగ్భ్రాంతి చెందాము.

ఇది చాలా విషాద వార్త.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాపం వ్యక్తం చేస్తున్నాము. మన సంఘానికి, సామాజిక వర్గానికి వారి పరిధిలోఎనలేని స్వచ్ఛంద సేవలు అందించిన వారిలో హరిబాబు ఒకరు. పిక్నిక్ గానీ, వివాహ పరిచయ వేదిక నిర్వహణలో కూడా పటిష్టమైన సేవలు అందించారు. రాష్ట్రంలో ఎక్కడ మన సంఘం కార్యక్రమాలు జరిగిన అవకాశం ఉన్న మేరకు హాజరయ్యేవారు. ఐక్యత కొరకు ఎపుడు కృషించేవారు. లేఖ కు సమాజ అభ్యున్నతి కొరకు నిరంతరాయం గా తన వ్యాసాలు అందిస్తూ, మా ఆహ్వానం మన్నించి డిసెంబర్ లో లేఖ అవార్డ్స్ కు హైదరాబాద్ విచ్చేసి అందరిని అలరించి, ప్రశంసలు కురిపించారు.



వారి కుటుంబ సభ్యులకు 'లేఖ' టీం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాము. వారు ఆత్మకు సద్గతి కలగాలని మనసారా దేవుని ప్రార్థిస్తున్నాము.

- లేఖ టీం.

## సిక్కోలు కాటన్- సి.ఆర్.యం.పట్నాయక్

- రఘుపాత్రుని వెంకట రమణమూర్తి

శ్రీకాకుళం జిల్లాను పసిడి పంటలతో సస్యశ్యామలం చేయుటకు సాగునీటితోపాటు త్రాగునీటిని కూడా అందించిన అపర భగీరథుడు చిక్కాల రాధామోహన్ (సి.ఆర్.యం) పట్నాయక్.సముద్రంలో వృధాగా కలసి పోతున్న వంశధార నీటికి అడ్డుకట్టవేసి సాగుభూములకు నీరందించే బృహత్ పథకానికి రూపకల్పనచేసి హిరమండలం వద్ద గొట్టాబ్యారేజ్ నిర్మాణానికి పథక రచనచేసి తానే స్వయంగా పర్యవేక్షణా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే నిర్మాణమును పూర్తిచేసి ప్రభుత్వం యొక్క ప్రశంసలు పొందటంతో పాటు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు సి.ఆర్.యం.పట్నాయక్.



1924 అక్టోబర్ 2 వ తేదీని పర్లాకిమిడి లో జన్మించిన ఈయన స్వగ్రామం నరసన్నపేట మండలంలోని చిక్కాలవలస.ప్రాథమిక విద్యను స్థానికంగాను,ఉన్నతవిద్యను విజయనగరం లోను అభ్యసించారు.మద్రాసులోని గిండీ కళాశాల నుండి ఇంజనీరింగ్ డిగ్రీని పొందారు. పిదప ప్రాజెక్ట్ ఇంజినీర్ గా మాచ్ ఖండ్ లో నియమించబడ్డారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత స్వరాష్ట్రానికి బదిలీ పై వచ్చారు.1960లో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో స్థల సేకరణ,పర్యవేక్షణా బాధ్యతలలో కీలక పాత్ర పోషించారు.ఈ సమయంలో ఇతని ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం వంశధార ప్రాజెక్ట్ బాధ్యతలను అప్పగించడం జరిగింది.1970లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ నకు శంకుస్థాపన జరిగింది.సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న ఆరోజులలో కేవలం 7సంవత్సరములలోనే అనగా 1977 నాటికి మొత్తం ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసి ప్రభుత్వం

*(Continued on next page)*

## పేదల డాక్టర్ కు కన్నీటి నివాళి- డాక్టర్ నిరంజన్ కు ఘన స్మరణ

కోటబొమ్మాళి లో పది రూపాయల ఫీజు తో వై ద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ డాక్టర్ సదాశివుని నిరంజన్ రావు కు రెండు వారాల క్రితం తీవ్ర అస్వస్థతతో హైదరాబాదులో స్థిరపడిన కుమారుడైన శ్రీ సదాశివుని ప్రవీణ్ కుమార్ ఇంటిలో తుది శ్వాస విడిచారు. ఆయన సేవలకు గుర్తుగా ఆదివారం కోటబొమ్మాళి శిష్టకరణ కుల సంఘం భవనంలో ఘన సంతాప సభ నిర్వహించారు. తన కుమార్తె గిరిజ పేరుతో గిరిజ క్లినిక్ ప్రారంభించిన ఆయన అర్ధరాత్రి అయినా మారుమూల గ్రామమైన పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ఎప్పుడు ముందుండేవారు. కరోనా మహమ్మారి సమయంలో స్వయంగా వైరస్ బారిన పడిన కోలుకున్న తర్వాత మరల ప్రజా సేవలో వినిమగ్నమై వైద్య సేవలను కొనసాగించారు. రోగుల పరిస్థితి బట్టి పై వైద్యుల వద్దకు పంపించడమే కాకుండా వారు పేదవారిని తెలియజేసి అధిక ఖర్చులు చేయవద్దని కోరేవారు. ఇంత మానవతా దృక్పథం కలిగిన వైద్యునిగా పేరు తెచ్చుకున్నారు. మందులు కొనుగోలు చేసే స్తోమత లేని వారికి తన సొంత డబ్బులతో మందులు అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలబడ్డారు.

సంఘం భవనంలో జరిగిన సంతాప సభలో ఆయన కుమార్తె గిరిజ చేతుల మీదుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వారి తో పాటు ఇటీవల కాలంలో స్వర్గస్థులు అయిన రఘుపాత్రుని.భాస్కరరావు, R.T.V. రమణ మూర్తి (చంటి), కృష్ణాపాత్రుని వెంకటరావు గార్లకు కూడా సంతాపం తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు,పెద్దలు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి, మౌనం పాటించి నివాళులు అర్పించారు.



# భువన కరణం

## సిక్కోలు కాటన్- సి.ఆర్.యం.పట్నాయక్

*(Continued from previous page)*

నకు అప్పగించి ఘనత వహించిన సి.ఆర్.యం పట్నాయక్ ఇంజినీర్ లకే ఆదర్శంగా నిలిచారు.ఒకవైపు వంశధార ప్రాజెక్ట్ పనులను నిర్వహిస్తూనే నాగావళి నదిపై నారాయణ పురం వద్ద ఆనకట్ట, ఓనిగడ్డ ఆనకట్ట వంటి అనేక అనుబంధ నీటి ప్రాజెక్ట్ పనులను సునాయాసంగా అత్యల్ప వ్యవధిలోనే పూర్తి గావించి అటు ప్రభుత్వ, ఇటు ప్రజల ప్రశంసలు పొందిన సి.ఆర్.యం ను మరో ఆర్థర్ కాటన్ అనుట అతిశయోక్తి కాదు.అంతేగాక వంశధార రెండవ దశ నిర్మాణం,వంశధార నాగావళి నదుల అనుసంధానం నకు సంబంధించిన పథకములను రూపొందించి ప్రభుత్వానికి అందజేశారు.ఇందులో భాగంగా వంశధార ప్రాజెక్ట్ రెండవదశ పనులను ప్రభుత్వం చేపట్టింది.నదుల అనుసంధాన ప్రక్రియ నిర్వహించవలసి ఉన్నది.

ప్రాజెక్టు నిర్మాణతలో నిష్ణాతుడైన సి.ఆర్.యం పట్నాయక్ నిర్మాణ సమయంలో ఉత్పన్నమైన జటిల సమస్యలను పరిష్కరించగల మేధావిగా గుర్తించ బడ్డారు.16 టి.యం.సి ల నీటినిల్వ,32 వేల ఎకరముల వ్యవసాయభూమి, 30 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురి అవుతున్నాయన్న గత ఇంజినీర్ల పథకాలను అధిగమించి18 టి.యం.సి ల నీటినిల్వ,కేవలం 10 వేల ఎకరాల భూమి మాత్రమే ముంపునకు గురియగునట్లు పథకాన్ని రూపొందించి అమలుచేసి చూపిన పట్నాయక్ మేధాశక్తి అపారమైనదిగా గుర్తించవచ్చు.

కార్యదీక్షకు పెట్టింది పేరు సి.ఆర్.యం పట్నాయక్. 3 లక్షల క్యూసెక్కుల వరదనీటిని తట్టుకొనే సామర్థ్యతతో నిర్మాణం కాబడిన గొట్టాబ్యారేజ్,1980 లో ఒడిస్సా లో కురిసిన అతిభారీ వర్షాల కారణంగా వచ్చిపడిన 6లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకున్నదంటే నిర్మాణతలో ఎంతటి నాణ్యత పాటించారనే విషయం అర్థమౌతుంది.ప్రమాదకర వరద సమయంలో బ్యారేజ్ వద్ద వరద పరిస్థితిని పరిశీలించేందుకు పట్నాయక్ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమైనది. వరదల్లో చిక్కుకున్న పట్నాయక్ కొండకోనల వెంబడి కాలినడకన 2 రోజుల తరువాత ఇంటిని చేరడం ఆయన అకుంఠిత కార్యదీక్షకు తార్కాణంగా నిలుస్తుంది. నెల్లూరు సర్కిల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ ఆయన ఉద్యోగ విరమణ గావించారు.భారత స్వర్ణోత్సవాల్లో భాగంగా 1997 లో ప్రభుత్వం స్వర్ణ భారతి పురస్కారంతో పట్నాయక్ ను సత్కరించింది.శ్రీకాకుళం పట్టణంలోని న్యూ కాలనీలోగల ఆయన స్వగృహంలో 2017 మే 11వ తేదీన తన 93 వ ఏట ఆయన తుది శ్వాస విడిచారు.ఆ మహనీయుని స్మృతి చిహ్నంగా వంశధార సర్కిల్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహంతో పాటు సి.ఆర్.యం పట్నాయక్ విగ్రహాన్ని నెలకొల్పారు.రిజర్వాయర్ మధ్యలో శివాలయం నెలకొల్పి, రాకపోకలకు మార్గం ఏర్పాటుచేసి అప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న అతని చిరకాల కోరికను నెరవేర్చుటయే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అవుతుంది.

# ఆరోగ్యమస్తు


## క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలి - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

శాస్త్ర సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ మన మన అభివృద్ధిలోనూ, పురోగతి లోనూ ఈ టీ బి నానాటికీ వెక్కిరిస్తూ ప్రధానంగా ఈ సమస్య సవాలు చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన అంటువ్యాధి. కోవిడ్19 వచ్చిన తర్వాత ఈ టీ బి మరణాలు మరింత పెరిగాయి. ప్రపంచంలో రోజుకు నాలుగు వేలకు పైగా ఈ టీ బి మరణాలు సంభవిస్తున్నాయి. అందువల్ల వీటిపై అవగాహన కలిగించడంతో పాటు సమూలంగా ప్రపంచ టీ బి దినోత్సవం జరుపుతారు. 1882 సంవత్సరంలో రాబర్ట్ కోచ్ ఈ టీ బి వ్యాధి కారక క్రిమి ని మైక్రో బాక్టీరియం ట్యూబర్ క్యూలస్ ను కనుగొన్నందుకు ప్రజలకు అవగాహన పెంచాలని ప్రతి ఏడాది, క్షయ వ్యాధి దినోత్సవం జరుపుతున్నారు. 2023 వ సంవత్సరం నేపథ్యంలో " క్షయవ్యాధి నివారణ అన్న లక్ష్యంతో ప్రపంచ టీ బి దినం నిర్వహించాలని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది.

ఈ టీ బి అనేది ఒక నిశ్శబ్ద శత్రువు.ఈ క్షయ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తుల కి వస్తుంది మిగిలిన అవయవాలు కూడా వచ్చును. ఒకొకసారి మెడలోని లింఫ్ గ్రంథులకు వచ్చును. మరియు గర్భాశయనకు మూత్రపిండాలకు,వెన్నెముకకు, మెదడుకు, గుండెకు, ఇలా శరీరంలో ఏ అవయవాలు కైనా రావచ్చు., దీనికి స్త్రీ పురుష భేదం గాని వయోభేదం గాని లేదు. కారణాలు ఏమనగా - మెరుగైన జీవన పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ సరిగా లేకపోవడం,పారిశుద్ధ్య లోపము,అవగాహన లేమి, ప్రధానంగా పేదరికము,

టీబీ వ్యాధి ముఖ్య లక్షణాలు ఏమనగా - మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వస్తుంది దగ్గినప్పుడు కఫము తో పాటు రక్తం కూడా పడుతుంది. సాయంత్రం రాత్రి సమయంలో చలితో కూడిన జ్వరం వస్తుంది. ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రి చెమట పట్టడం, ఛాతీ పట్టేయడం, విపరీతమైన నీరసం, సుదీర్ఘమైన కాలం కీళ్ల నొప్పులు, కడుపులో నొప్పి, మూర్ఛలు, తలనొప్పి మొదలగునవి. ఒక క్షయ వ్యాధి ఒక రోగి నుండి 15 మందికి వ్యాపించే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఎక్కువ వ్యాప్తి చెందును. కనుక దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతులు గాని రుమాలు గాని అడ్డు పెట్టుకోవాలి. విటమిన్ డి లోపం వల్ల కూడా వస్తుంది.క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా - అనగా కఫాన్ని పరీక్ష చేయడం వలన మరియు కల్చర్ చేయడం వలన,ఆధునిక సి బి నాట్ పరీక్ష,ఆర్ టి పి సి ఆర్ పరీక్ష,ఛాతి ఎక్స్రే,హెచ్ ఆర్ సిటీ స్కాన్ చెస్ట్,

క్షయ వ్యాధి నివారణ ఎలా అనగా - క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమం లో భాగంగా క్షయవ్యాధి ఉన్నవారు బయట ఎక్కడ పడితే అక్కడ ఉమ్ము వేయకూడదు,సమతుల ఆహారం తీసుకోవాలి, క్రమమైన వ్యాయామం చేయడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మద్యపానం, ధూమపానం వలన ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగింతలు ఎక్కువ, మధుమేహం వ్యాధి ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగు రెట్లు ఎక్కువ,కనుక రక్తంలోని గ్లూకోజ్ మోతాదులను నియంత్రణలో ఉంచుకోవాలి, క్షయ వ్యాధి ఉన్నవారికి డాట్ ప్లస్ సైట్ ద్వారా చికిత్స అందిస్తారు. ప్రారంభంలోనే ఈ క్షయవ్యాధిని గుర్తిస్తే సంబంధిత వైద్యుడిని సంప్రదిస్తే ఇది పెద్ద ప్రమాదకరం కాదు అని పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ జిల్లా - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు క్షయ వ్యాధిపై విపులంగా అవగాహన కలిగించారు.



# ఆరోగ్యమస్తు

## మీ శరీరాన్ని గౌరవించండి

ముందుమాట:

*మనిషికి ఈ ప్రపంచంలో లభించిన అత్యంత విలువైన సంపద శరీరం.

*డబ్బు, ఆస్తి, పదవి అన్నీ ఉన్నా ఆరోగ్యం లేకపోతే వాటి విలువ చాలా తక్కువగా మారిపోతుంది.

*అందుకే మన శరీరాన్ని గౌరవించడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

*శరీరం ఇచ్చే సంకేతాలను గమనించి సరైన జీవనశైలి పాటిస్తే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించవచ్చు.

*శరీరాన్ని ప్రేమించడం అంటే కేవలం వ్యాధి వచ్చినప్పుడు చికిత్స చేయడం మాత్రమే కాదు.

*ప్రతిరోజూ మంచి అలవాట్లు పాటించడం ద్వారా శరీరాన్ని రక్షించుకోవడం కూడా చాలా ముఖ్యం.

1. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

*మన శరీరానికి అవసరమైన శక్తి మొత్తం ఆహారం ద్వారానే వస్తుంది.

*కాబట్టి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

*పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు వంటి సహజ ఆహారాలు శరీరానికి బలాన్ని ఇస్తాయి.

*ఫాస్ట్ ఫుడ్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు తగ్గించడం మంచిది.

*సమతుల్యమైన ఆహారం తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

*ఇది అనేక వ్యాధులను దూరంగా ఉంచుతుంది.

2. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి

*శరీరం చురుకుగా ఉండటానికి వ్యాయామం చాలా అవసరం.

*రోజుకు కనీసం 30 నిమిషాలు నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి.

*వ్యాయామం వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది.

*గుండె ఆరోగ్యం కూడా బలపడుతుంది.

*అలాగే ఒత్తిడి తగ్గుతుంది.

*శరీరాన్ని గౌరవించడం అంటే దానిని చురుకుగా ఉంచడం.

3. సరిపడ నిద్ర తీసుకోవాలి

*నిద్ర శరీరానికి అత్యంత అవసరమైన విశ్రాంతి.

*సరిపడ నిద్ర లేకపోతే శరీరం అలసటకు గురవుతుంది.

*ప్రతిరోజూ 7 నుంచి 8 గంటలు నిద్రపోవడం మంచిది.

*నిద్ర సమయంలో శరీరం పునరుద్ధరణ జరుగుతుంది.

*మెదడు కూడా విశ్రాంతి పొందుతుంది.

*మంచి నిద్ర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం.

4. శరీరం ఇచ్చే సంకేతాలను గమనించాలి

*శరీరం ఎప్పుడూ మనకు కొన్ని సంకేతాలు ఇస్తుంది.

*అలసట, నొప్పి, తల తిరుగుడు వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.

*సమయానికి వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం.

*ప్రారంభంలో సమస్య గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది.

*ఇది పెద్ద వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

*శరీరం చెప్పే మాట వినడం అంటే దానిని గౌరవించడం.

5. చెడు అలవాట్లను దూరం పెట్టాలి

*పొగ త్రాగడం, మద్యం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం.

*ఇవి గుండె, ఊపిరితిత్తులు, కాలేయంపై ప్రభావం చూపుతాయి.

*శరీరాన్ని గౌరవించాలంటే ఈ అలవాట్లను మానేయాలి.

*స్వచ్ఛమైన జీవనశైలి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

*మంచి అలవాట్లు జీవితాన్ని మెరుగుపరుస్తాయి.

*ఇవి మన ఆరోగ్యానికి రక్షణగా ఉంటాయి.

6. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

*శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యము.

*అధిక ఒత్తిడి అనేక వ్యాధులకు కారణం అవుతుంది.

*ధ్యానం, యోగా వంటి పద్ధతులు మనసుకు ప్రశాంతత ఇస్తాయి.

*పాజిటివ్ ఆలోచనలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

*సంతోషంగా జీవించడం కూడా శరీరాన్ని గౌరవించడమే.

*మానసిక ప్రశాంతత శరీరానికి శక్తిని ఇస్తుంది.

7. నీరు ఎక్కువగా తాగాలి

*నీరు శరీరానికి అత్యంత అవసరమైన పదార్థం.

*శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో ఇది సహాయపడుతుంది.

*రోజుకు సరిపడ నీరు తాగడం చాలా అవసరం.

*నీరు తక్కువగా తాగితే అనేక సమస్యలు వస్తాయి.

*జీర్ణక్రియ కూడా సరిగా జరగదు.

*కాబట్టి నీరు ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి మంచిది.

8. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

*సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యము.

*రక్తపోటు, చక్కెర, కొలెస్ట్రాల్ వంటి పరీక్షలు తరచూ చేయించాలి.

*ఇవి శరీర స్థితిని తెలుసుకోవడానికి సహాయపడతాయి.

*సమస్యలు ముందుగానే గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది.

*ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుంది.

*ఇది ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ముగింపు:

*మన శరీరం మన జీవితానికి ఆధారం.

*దాన్ని గౌరవించడం అంటే దానిని ప్రేమించడం మరియు సంరక్షించడం.

*సరైన ఆహారం, వ్యాయామం, మంచి అలవాట్లు ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

*శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే అనేక వ్యాధులు వస్తాయి.

*కాబట్టి ప్రతి ఒక్కరూ తమ శరీరాన్ని గౌరవించి ఆరోగ్యంగా జీవించాలి.

*ఆరోగ్యంగా ఉండటం మన చేతుల్లోనే ఉంది.

## నిద్ర పై అవగాహన - డాక్టర్- కుప్పిలి సురేష్ బాబు

మన శరీరానికి తిండి నీరు ఎంత అవసరమో చాలినంత నిద్ర కూడా అవసరం. నిద్రలేమి వల్ల శారీరక, మానసిక సమస్యలు వస్తాయి. నిద్ర అనేది సొలసిన మనసును, చిక్కులు చికాకులు ను మాయం చేసే ఒక సంజీవిని,సృష్టిలో ప్రతి ప్రాణికి నిద్ర అవసరము. నిద్ర అతి ముఖ్యమైన జీవన ప్రక్రియ. దాదాపు మన జీవితము మూడింట ఒక వంతు నిద్రలోనే జరుగుతుంది. అమ్మ పొత్తిళ్లలో 16 నుండి 20 గంటలు నిద్రించే మనము జీవిత చరమాంకంలో నాలుగైదు గంటలు నిద్ర తో సరి పెడుతున్నాము. రోజుకు సుమారు 6 నుండి 8 గంటల నిద్ర అవసరం. మనిషి మనిషికి మారుతుంది

నిద్ర రాకపోవడానికి కారణాలు ఏమనగా - నిద్ర మూడురకాల దశలలో జరుగును,తేలిక నిద్ర, గాఢనిద్ర,కలగాలనిద్ర,ఏదైనా శారీరక సమస్యలను గా నొప్పి ఉంటే ఆస్తమా ఉంటే ఆయాసం ఉంటే, టెన్షన్ ఎంత ఎక్కువ ఉంటే, ముఖ్యంగా గజిబిజి జీవనశైలి, గాడి తప్పిన ఆహారపు అలవాట్లు, మద్యపానము ధూమపానం ఆల్కహాల్ తీసుకోవడం వంటి దురలవాట్లు, తలకు మించిన ఒత్తిళ్ళు ఆందోళనలన లు నిద్ర లేమి వలన కోపము, చిరాకు నిరాశానిస్పృహలు అంటే మానసిక రుగ్మతలు, షుగరు బీపీ స్థూలకాయము, వంటి శారీరక సమస్యలు, మరియు ఏకాగ్రత లేకపోవడం, రోజువారీ పనులు చేయలేకపోవడం, వృద్ధాప్యంలో సరిగా నిద్ర రాదు. నిద్రమాత్రలకు ఎంతమాత్రం బానిస కారాదు, గురక వన్న కూడా నిద్ర సరిగా రాదు ఎక్కువ ఉన్నవారికి పాలి సోమినో గ్రఫీ పరీక్ష ద్వారా గురక ను గుర్తిస్తారు.

సుఖ నిద్రకు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమనగా - ముందుగా మానసిక, శారీరక సమస్యలు ఉంటే సరిచేసుకోవాలి, రోజు ఒక టైంకి కచ్చితంగా నిద్రపోయి తెల్లవారి ఒక టైంకు లేవడం అలవాటు చేసుకోవాలి, రోజు పడక మీదికి చేరడానికి ముందు స్నానం చేయడం, పుస్తకం చదవడం, సంగీతం వినడం వంటివి చేయాలి.రాత్రి నిద్ర పోవడానికి ముందు కాఫీ, టీ,పొగతాగడం, మద్యం తాగడం,వంటివి చేయకూడదు. గది చల్లగా ప్రశాంతంగా ఉండాలి ఎక్కువ వెలుతురు ఇచ్చే లైట్ లు ఉంటే ఆపేయాలి, కడుపు నిండుగా ఉన్నప్పుడు గానీ లేదా బాగా ఆకలి వేసినప్పుడు గానీ వెంటనే నిద్రపోరాదు, పగలు ఎక్కువ నిద్రపోరాదు, వ్యాయామం చేయాలి, మానసిక ఒత్తిడి ఉంటే తగ్గించుకోవాలి, రోజుకి కనీసం 6 నుండి 8 గంటల నిద్ర అవసరం. రాత్రి సమయంలో ఎక్కువగా టీవీ,మొబైల్, ల్యాప్టాప్,చూడకూడదు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే నిద్ర వచ్చును.



డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ తన నిరంతర ఉచిత వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. పై విధంగా ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా సమాజ సేవలో భాగంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు

# ఐక్యవేదిక విశేషాలు

## శిష్టకరణం ఐక్యవేదిక వెబ్‌సైట్

https://skiv.online 2021వ సంవత్సరంలో ఉగాది నాడు ప్రారంభించ బడింది. 5 సంవత్సరాల తరువాత, ఇది ఇప్పుడు వందలాది పేజీలతో భవిష్యత్ తరాలకు ఒక వారసత్వ నిధిగా నిలిచింది. ఈ వెబ్‌సైట్‌లో ఎలాంటి కంటెంట్ ఉందో ఇప్పుడు చూద్దాం.



**సహోదరత్వ పేజీలు:**

మన సమాజంలోని వివిధ సంఘాలు మరియు సమూహాల గురించిన సంక్షిప్త సమాచారం Our Fraternity పేజీలలో లభిస్తుంది. మన సమాజంలోని YouTubers మరియు Journalists జాబితా చేసే ప్రత్యేక పేజీలు ఉన్నాయి.



**వివాహ వేదిక:**

వెబ్‌సైట్‌తో పాటు ప్రారంభించబడిన Vivaha Vedika పోర్టల్‌లో, ఫిల్టర్ & సార్ట్ సౌకర్యంతో భావి వధూవరుల 800కు పైగా యాక్టివ్ ప్రొఫైల్స్ ఉన్నాయి.

**లేఖ ఆర్కైవ్:**



శిష్టకరణం లేఖ యొక్క అన్ని సంచికలు Lekha Newsletters పేజీలో నిల్వ చేయబడ్డాయి.

**ఇతర క్రానికల్స్:**

ఈ వెబ్‌సైట్‌లో ఐక్యవేదిక మరియు ఇతర సంఘాలు & సమూహాలకు సంబంధించిన అనేక నివేదికలు ఉన్నాయి. పారదర్శకతకు చిహ్నంగా, మా Financial Reports అన్నీ సంఘ సభ్యుల పరిశీలన కోసం అందుబాటులో ఉన్నాయి. లాక్‌డౌన్ సమయంలో మనం నిర్వహించిన 77 సమావేశాల Minutes కూడా ఇందులో చేర్చబడ్డాయి.

**వనరులు:**

ఈ వెబ్‌సైట్‌లో మన సమాజానికి సంబంధించిన చాలా సమాచారం ఉంది.

- బిసి జాబితాలలో మన చేరిక వంటి Government Notifications.
- ప్రముఖ శిష్టకరణం చరిత్రకారులు రచించిన పుస్తకాలతో కూడిన మన Historical Profile.
- Community Identities విభాగంలో మన ఇంటిపేర్లు & గోత్రాలకు సంబంధించిన వనరులు ఉన్నాయి.
- Community Literature అనేది శిష్టకరణాలు రచించిన పుస్తకాల గ్రంథాలయం.
- Korno Basha విభాగంలో మన భాషలోని కొన్ని పదాలు & పదబంధాల సంకలనాలు ఉన్నాయి.

**పీపుల్:**

తమకంటూ ఒక పేరు సంపాదించుకున్న చాలా మంది శిష్టకరణాలు ఈ విభాగంలోని వివిధ వర్గాల క్రింద కనిపిస్తారు.

**ఇతర ఫీచర్లు:**

తమ Family Tree నిర్మించుకోవడానికి ఒక చిన్న పోర్టల్ ఉంది, మరియు ఉద్యోగ ప్రకటనలు & యూత్ పోర్టల్ వంటి పరిమిత కంటెంట్ ఉన్న పేజీలు ఉన్నాయి. ఇంకా, వెబ్‌సైట్ హోమ్ పేజీలో గత కొద్ది సంవత్సరాలుగా వచ్చిన వార్తాంశాలు ఉన్నాయి - అవి దాదాపు వెయ్యి వరకు ఉన్నాయి.

**సభ్యత్వ నమోదు:**

వెబ్‌సైట్‌లోని దాదాపు ప్రతిదీ అందరికీ ఉచితంగా అందుబాటులో ఉన్నందున, సభ్యత్వ నమోదు తప్పనిసరి కాదు. అయితే, సైన్-అప్ ద్వారా సభ్యత్వం పొందడం వలన మీరు ఈ క్రింది వాటిని చేయగలరు:

- వివాహ వేదికలో ప్రొఫైల్‌లను అప్‌లోడ్ చేయడం.
- వెబ్‌సైట్ కోసం కంటెంట్‌ను సమర్పించడం.
- మీ Family Tree సేవ్ చేయడం.

*మరింత సమాచారం కోసం, దయచేసి నరహరినాథ్ శేఖరమంత్రి (9881403533)ని సంప్రదించండి.*

## జూన్‌లో మా కార్యకలాపాలు

**క్రీడా కార్యక్రమాలు:**

జూన్ 21న, హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఉన్న AG స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్‌లతో మా క్రికెట్ కార్యక్రమాల పరంపరను కొనసాగించాము. ఈ కార్యక్రమంలో ఒక్కో జట్టులో 7 మంది చొప్పున రెండు జట్లు తలపడ్డాయి.



జూన్ 27న (ఇది 'ఐక్యవేదిక' యొక్క 6వ వార్షికోత్సవం కూడా), విశాఖపట్నంలోని మురళీనగర్, స్పోర్టిఫై (Sportify) వద్ద అంతర్-రాష్ట్ర క్రికెట్ పోటీని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణకు చెందిన శిష్టకరణాలు కలిసి క్రికెట్ ఆడటం ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చింది.



**ఆదాయ అవకాశాలు:**



శ్రీ బి.వి. రమణ ప్రసాద్ ఆహార మరియు ఆయుర్వేద పరిశ్రమ ఉత్పత్తులకు సంబంధించి చీపురుపల్లి, విజయనగరం, పి.ఎం. పాలెం, గోపాలపట్నం, శీలానగర్, అక్కయ్యపాలెం, సీతమ్మధార మరియు మురళీనగర్ ప్రాంతాలలో పర్యటించారు. మన సమాజంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (BPL) కుటుంబాలు తమ జీవితాల్లో విజయం సాధించేలా వారికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పించాలనే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.

**ప్రముఖులతో సమావేశాలు:**

వేసవి సెలవుల్లో భాగంగా, హైదరాబాద్‌కు చెందిన SKIV సభ్యులు ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశా రాష్ట్రాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీటిలో దివంగత బలివాడ హరిబాబు సంతాప సభ, రైల్వే శిష్టకరణం అసోసియేషన్ వారి చలివేంద్రం ఏర్పాటు మరియు ఖరగ్‌పూర్, భువనేశ్వర్ లలో జరిగిన EC సభ్యుల సమావేశం వంటివి ఉన్నాయి. ఈ సందర్భంగా వారు శ్రీ డివి కృష్ణారావు, శ్రీ బెహరా భాస్కర్ రావు, శ్రీ బాలాజీ విట్టల్, శ్రీ మంత్రి బాల గంగాధర్ & శ్రీ ఆర్ భీమారావు వంటి అనేక మంది ప్రముఖులను కలిశారు.



# ఐక్యవేదిక విశేషాలు







## విజ్ఞప్తి

మా కార్యకలాపాలకు ఆర్థిక సహకారం అందించాలని సంఘ సభ్యులందరికీ మా హృదయపూర్వక విజ్ఞప్తి. ఎంత మొత్తమైనా మా బృందానికి మరింత స్ఫూర్తినిస్తుంది. మీ ధన సహాయం ఈ పక్కన ఇచ్చిన ఏ పద్ధతిలోనైనా చేయవచ్చు.

*గమనిక: పారదర్శకతకు కట్టుబడి, ఐక్యవేదిక యొక్క ఆర్థిక నివేదికలు అందరి పరిశీలనకు అందుబాటులో ఇక్కడ ఉన్నాయి.*

**Scan & Pay**

**UPI** sistakaranamikyavedika@cnrb

**A/c Transfer**
Name: Sistakaranam Ikyavedika
Bank: Canara Bank
Branch: Hyderabad Gauthamnagar
Account No.: 120031417406
IFSC: CNRB0008686

## లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.
2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న 19 మంది ఇమెయిల్ సబ్స్క్రైబర్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక బృందం

| బృంద సభ్యులు | | లేఖ వార్తాపత్రిక | లేఖ అవార్డ్స్ | టెక్నాలజీ & సోషల్ మీడియా | స్పోర్ట్స్ & ఇతర కార్యకలాపాలు |
|---|---|---|---|---|---|
| ఎస్ నరహరినాథ్ | 9881403533 | వ్యవస్థాపక ప్రచురణకర్త | ప్రాజెక్ట్ డైరెక్టర్ | ప్రోగ్రామ్ మేనేజర్ | స్పోర్ట్స్ |
| దశమంత్రి నరేష్ | 9640567625 | కరెస్పాండంట్ | ఫైనాన్స్ డైరెక్టర్ | టీమ్ కో-ఆర్డినేటర్ | స్పోర్ట్స్, వివాహ వేదిక |
| నరసింహారావు మంత్రి | 8712715448 | ఉప సంపాదకులు | వెన్యూ డైరెక్టర్ | | |
| రవి కరకవలస | 9652233372 | ఉప సంపాదకులు | నామినేషన్స్ డైరెక్టర్ | సాంకేతిక సలహాదారు | |
| సురేష్ డబ్బీరు | 9674974097 | | ప్రెజెంటేషన్ డైరెక్టర్ | ఆడియో విజువల్ సపోర్ట్ | |
| జేవీ చంద్రబాబు | 8074800939 | ముఖ్య సంపాదకులు | పీఆర్ డైరెక్టర్ | | |
| వందన ఆదివిష్ణు | 8056018566 | ముఖ్య ప్రచురణకర్త | అజెండా; యాంకరింగ్ | Content Visualizer | |
| దశమంతరావు శిల్ప | 9933398792 | ఉప ప్రచురణ కర్త | బ్రాండింగ్; యాంకరింగ్ | కంటెంట్ విజువలైజర్ | |
| ఆర్తి పట్నాయక్ | 8319111213 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | | |
| ఎంపీ అనురాధ | 8639212927 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
| మంత్రి బాల గంగాధర్ | 9046786101 | కరెస్పాండంట్ | జర్నీ డైరెక్టర్ | | |
| శ్రీనివాస లుంబూరు | 7869479400 | కరెస్పాండంట్ | | | |
| అవిలాల శ్రీధర్ | 7075735811 | కరెస్పాండంట్ | | | |
| సదాశివుని లక్ష్మణ రావు | 9247783307 | గౌరవ సంపాదకులు | ప్రధాన జ్యూరీ | | |
| చౌదరి ప్రసాద్ | 9482549472 | ముఖ్య సలహాదారు | ప్రధాన జ్యూరీ | | |
| రాజేష్ అంపాలం | 9476482182 | | కంటెంట్ క్రియేటర్ | సోషియల్ మీడియా అడ్మిన్. | |
| భరత్ వికాస్ నౌపాడ | 8297671717 | | జర్నీ కో-ఆర్డినేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
| దశమంత్రి హేమంత్ | 7075564676 | | ఈవెంట్ అకౌంటెంట్ | | స్పోర్ట్స్, ట్రస్ట్ అకౌంటెంట్ |
| చంద్రమౌళి డబ్బీరు | 7013942649 | | హాస్పిటాలిటీ డైరెక్టర్ | కంటెంట్ క్రియేటర్ | |
| హర్షవర్ధన్ ఉరిటి | 9704284864 | | ఎగ్జిక్యూటివ్ - లాజిస్టిక్స్ | | స్పోర్ట్స్ రికార్డుల నిర్వహణ |
| ఆశిష్ బెహరా | 90523 35539 | | ఎగ్జిక్యూటివ్ - బ్రాండింగ్ | | స్పోర్ట్స్ బ్రాండింగ్ |
| కిరణ్ శ్రీనివాస్ కె | 8008004464 | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
| చక్రపాణి డి | 9848022246 | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
| విజయ్ శేఖర్ కె | 9032406513 | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
| అరుణ్ కుమార్ వై | 9848036251 | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
| మురళి బి | 8501858914 | | | | కెరీర్ హెల్ప్ |
| బీవీ రమణ ప్రసాద్ | 87591 33333 | | | | ప్రధాన ప్యాట్రన్ |
| ప్రతాప్ రాజ్ టి | 9052799199 | | కంటెంట్ క్రియేటర్ | | |
| సత్యానంద్ డి | 7029010508 | | | | క్రికెటర్ |
| వంశీ ఆర్ | 90321 59461 | | | | క్రికెట్ నిర్వాహకులు |
| Benerji M | 99121 52879 | | | | క్రికెటర్ |
| బెనర్జీ ఎం | 97042 28790 | | | | క్రికెటర్ |
| ఎంపీ గౌరీ ప్రసాద్ | 77990 99663 | | | | క్రికెటర్ కెరీర్ హెల్ప్ |
| గౌరంగ్ బెహరా | 73066 99662 | | | | క్రికెట్ నిర్వాహకులు |
| అనిల్ వాండ్రంగి | 8884099799 | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |
| అరుణ్ బలివాడ | 9550355340 | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |
| సుమన్ పట్నాయక్ | 8975164185 | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |
| వెంకట్ వత్సల్ | 7989157997 | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |

# కులం యొక్క చరిత్ర మరియు AISKA గురించి తెలుసుకోండి

(భాగం - 22)

డాక్టర్ చౌదరి ప్రసాద్, బెంగళూరు
(మొబైల్: 9482549472, 9242124642 ఇమెయిల్: chowdarip@gmail.com)

**శిష్టకరణాలు : బీసీ / ఓబీసీ – పట్టుదల మరియు సహనం – 2**

22.1 గత భాగం 21లో, 1970 సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శిష్టకరణం కులాన్ని బీసీ జాబితా నుండి తొలగించిన విషయాన్ని వివరించాము. అయితే, మన నాయకత్వం చేసిన నిరంతర మరియు కఠోర ప్రయత్నాల ఫలితంగా, ఫిబ్రవరి 2009లో ఇది మళ్లీ బీసీ-డి వర్గంగా పునరుద్ధరించబడింది.2014లో తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే విధంగా ఈ సౌకర్యం కొనసాగింది. అయితే, ప్రస్తుతం సమాజానికి ఉన్న ప్రధాన ఆందోళన ఏమిటంటే, మొత్తం ప్రయోజనాల కోసం కేంద్ర స్థాయిలో ఇతర వెనుకబడిన వర్గాలు (OBC) హోదా పొందడం. ఇది గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న పోరాటమే.ఈ సమస్యకు కారణాలు అంతర్గతమైనవి మరియు బాహ్యమైనవి కావచ్చు. వీటిలో ప్రభుత్వ విధాన మార్పులు, సుప్రీం కోర్టు / ఎన్‌సీబీసీ నిర్ణయాలు, రాజ్యాంగ సవరణల అవసరం, పూర్తి మరియు విశ్వసనీయ ఆధారాల కొరత, నాయకత్వంలో తరచూ మార్పులు వంటి అంశాలు ఉన్నాయి.దీని ప్రభావం ముఖ్యంగా శిష్టకరణం సమాజానికి చెందిన అర్హత కలిగిన, ఆశావహ యువతపై పడుతోంది. వారు సామాజిక న్యాయం మరియు సంక్షేమ ప్రయోజనాల నుండి వంచితులవుతున్నారు.క్రింది పేరాలలో సంబంధిత చారిత్రక / కాలక్రమ అభివృద్ధులను వివరించబడతాయి.

22.2 భారతదేశంలో రిజర్వేషన్ ఆవిర్భావాన్ని ఒకసారి తిరిగి పరిశీలిద్దాం — వికీపీడియా ప్రకారం, భారతదేశంలో ప్రాచీన కాలం నుంచే ఉన్న నాలుగు వర్ణాలు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర) మరియు కుల వ్యవస్థ గురించి ముందే ప్రస్తావించాం.

సమాజంలోని ఎక్కువ శాతం జనాభా యొక్క సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులు మరియు బలహీన వర్గాల పట్ల సంక్షేమ ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుంటే, శిష్టకరణాలను ఏదైనా ఒక నిర్దిష్ట వర్గంలో గానీ లేదా ఫార్వర్డ్ / బ్యాక్‌వర్డ్ కులాల్లో గానీ చేర్చడం గురించి చర్చించడం అనవసరమే అవుతుంది.


భారతదేశంలో రిజర్వేషన్ అనేది ఒక సానుకూల చర్య (Affirmative Action) విధానం, ఇది బ్రిటిష్ రాజ్ కాలంలో స్థాపించబడింది. భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు, ఉన్నత విద్యలో ప్రవేశాలు, ఉద్యోగాలు, రాజకీయ సంస్థలు మొదలైన వాటిలో సామాజిక మరియు ఆర్థికంగా వెనుకబడిన పౌరులకు నిర్దిష్ట శాతం రిజర్వేషన్ లేదా సీట్లను కేటాయించే అవకాశం కల్పించబడింది అమలు ప్రారంభమైనప్పటి నుండి, రిజర్వేషన్ ప్రభావం, అమలు విధానం మరియు ఫలితాలపై విస్తృతమైనచర్చలుమరియు వివాదాలకు దారి తీసింది. ఇది రాజకీయ పార్టీల విధానాలను మరియు సామాజిక వర్గాల చర్యలను గణనీయంగా ప్రభావితం చేస్తోంది.

22.3 స్వాతంత్ర్యం ముందు బ్రిటిష్ రాజ్ కాలంలోనే కొన్ని కులాలు మరియు ఇతర సమాజాలకు అనుకూలంగా కోటా విధానాలు అమల్లో ఉండేవి. 1881 మరియు 1891 సంవత్సరాలలో వివిధ రకాల సానుకూల వివక్ష (positive discrimination) కోసం డిమాండ్లు వచ్చాయి. కొల్హాపూర్ సంస్థాన మహారాజు అయిన ఛత్రపతి శాహు (రాజర్షి శాహు మహారాజ్) గారు, బ్రాహ్మణేతరులు మరియు వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టారు, ఇది ప్రధానంగా 1902లో అమలులోకి వచ్చింది. 1927లో మద్రాస్ ప్రెసిడెన్సీ, బ్రాహ్మణేతర హిందువులకు 44% రిజర్వేషన్, బ్రాహ్మణులు, ముస్లింలు, క్రైస్తవులు మరియు ఆంగ్లో-ఇండియన్లకు 16% రిజర్వేషన్, మరియు షెడ్యూల్డ్ కులాలకు 8% రిజర్వేషన్ కల్పించింది.

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, షెడ్యూల్డ్ కాస్ట్స్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్ (SCs మరియు STs) కోసం ముఖ్యమైన చర్యలు తీసుకోబడ్డాయి. 1980ల తర్వాత ఇతర వెనుకబడిన వర్గాల (OBCs) కోసం, మరియు 2019లో సాధారణ వర్గంలో పేదల కోసం కూడా చర్యలు తీసుకోబడ్డాయి. మొదటి బీసీ కమిషన్‌ను 1953లో శ్రీ కాకా కేలేల్కర్ గారు అధ్యక్షత వహించారు. అయితే, 1955లో తుది నివేదికలో సభ్యుల మధ్య విభేదాల కారణంగా ఆశించిన ఫలితాలు రాలేదు. భారత ప్రభుత్వ రెండవ వెనుకబడిన వర్గాల కమిషన్ (మండల్ కమిషన్) గురించి ఇక్కడ చదవండి: మండల్ కమిషన్ – వికీపీడియా.

22.4 వెనుకబడిన వర్గాల కమిషన్ (Backward Classes Commission) యొక్క 129 పేజీల నివేదికను, రెండు భాగాలుగా రూపొందించి, మాజీ ఎంపీ మరియు ఛైర్మన్ అయిన శ్రీ బిందేశ్వరి ప్రసాద్ మండల్ గారు, 1980 డిసెంబర్ 31న భారత రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవ రెడ్డి గారికి సమర్పించారు.

ఈ కమిషన్‌లో మొత్తం ఆరుగురు సభ్యులు ఉండగా, దీనిని 1978 డిసెంబర్ 20న నియమించారు.



GOVERNMENT OF INDIA

REPORT
OF THE
BACKWARD CLASSES COMMISSION


First Part

Volumes I & II

1980



వాల్యూమ్ – 1లో మొత్తం 14 అధ్యాయాలు ఉన్నాయి. అవి:



1. మొదటి వెనుకబడిన వర్గాల కమిషన్ 2. కొన్ని రాష్ట్రాలలో ఇతర వెనుకబడిన వర్గాల స్థితి 3. విధానశాస్త్రం మరియు డేటా ఆధారం4. సామాజిక గమనాలు మరియు కుల వ్యవస్థ 5. కుల వ్యవస్థ యొక్క సామాజిక గమనాలు6. సామాజిక న్యాయం, ప్రతిభ మరియు ప్రత్యేక హక్కులు7. సామాజిక న్యాయం, రాజ్యాంగం మరియు చట్టం8. ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య OBC సంక్షేమం తులన (నాలుగు రాష్ట్రాల కేస్ స్టడీ)9. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధారాలు (సమీక్ష)10. ప్రజల నుంచి పొందిన ఆధారాలుసామాజిక-విద్యా ఫీల్డ్ సర్వే మరియు వెనుకబడిన స్థితి

## Know Your Community and AISKA *(Continued from previous page)*

ప్రమాణాలు1z2. OBCల గుర్తింపు13. సిఫార్సులు14. నివేదిక సారాంశం వాల్యూమ్ – 2లో I నుండి XX వరకు ఉపయోగించిన నమూనాలు / పట్టికలు ఉన్నాయి

22.5 దురదృష్టవశాత్తు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1969లో రిటైర్డ్ IAS అధికారి శ్రీ కె.ఎన్. అనంతరామన్ గారి ఆధ్వర్యంలో ఒక బీసీ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ తగిన సర్వేలు నిర్వహించిన తరువాత, రాష్ట్రంలో నిజంగా వెనుకబడిన 93 కులాల జాబితాను ఖరారు చేసింది. ఇందులో మన శిష్టకరణాలు చేర్చబడలేదు. మేరకు ప్రభుత్వం 23.09.1970 తేదీతో జారీ చేసిన జి.ఓ. నం. 1793 అమలులోకి వచ్చింది. అలాగే A, B, C, D వర్గీకరణ కూడా నిర్వహించబడింది. వ్యవస్థను 10 సంవత్సరాల తరువాత సమీక్షించాల్సిందిగా సిఫార్సు చేయబడింది.

226 మండల్ కమిషన్ లేదా సామాజిక మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కమిషన్ (SEBC), భారతదేశంలో 1979లో జనతా పార్టీ ప్రభుత్వం, ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి ఆధ్వర్యంలో స్థాపించబడింది. దీని ప్రధాన లక్ష్యం "సామాజికంగా లేదా విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించడం" అని నిర్ణయించబడింది.

ఈ కమిషన్‌కు భారత పార్లమెంట్ సభ్యుడు బి. పి. మండల్ గారు అధ్యక్షత వహించారు. కుల ఆధారిత రిజర్వేషన్ల నేపథ్యంలో, సాధారణ వర్గాలకు అన్యాయం జరిగి, కొన్ని వర్గాలకు అధిక ప్రయోజనాలు కలుగుతున్నాయని విమర్శలు కూడా వచ్చాయి.

1980లో, కుల, సామాజిక మరియు ఆర్థిక సూచికల ఆధారంగా గుర్తించిన OBCలు భారత జనాభాలో 52% ఉన్నారని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో 27% రిజర్వేషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. అలాగే ఉన్నత విద్యాసంస్థలలో కూడా ఇదే విధంగా రిజర్వేషన్లు కల్పించాలని సూచించింది.

దీంతో SC (15%), ST (7.5%) మరియు OBC (27%) కలిపి మొత్తం రిజర్వేషన్ 49.5% అయ్యింది. నివేదిక 1980లో సిద్ధమైనప్పటికీ, 1990 ఆగస్టులో వి. పి. సింగ్ ప్రభుత్వం అమలు చేయాలని ప్రకటించడంతో దేశవ్యాప్తంగా విద్యార్థుల నిరసనలు చెలరేగాయి.

22.7 ఆశ్చర్యకరంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మురళీధరరావు కమిషన్ (అధికారికంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్) బీసీ జనాభాను 52%గా అంచనా వేసింది, ఇది మండల్ కమిషన్ జాతీయ అంచనాతో సరిపోలింది.

ఈ కమిషన్ ముఖ్యాంశాలు:

A. జనాభా అంచనా: బీసీలు ఆంధ్రప్రదేశ్ జనాభాలో 52% ఉన్నారు;

B. సిఫార్సు: సామాజిక మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు (SEBCs) రాయితీలు సూచించింది;

C. రాజకీయ ప్రభావం: బీసీ సంఘాలు ఈ 52% ఆధారంగా 25 ఎమ్మెల్యే స్థానాలు మరియు 13 ఎంపీ స్థానాలు డిమాండ్ చేస్తున్నాయి;

D. ప్రస్తుత ప్రాధాన్యం: జనాభా ఆధారిత రిజర్వేషన్ల కోసం బీసీ వర్గాలు మండల్ మరియు మురళీధరరావు కమిషన్ డేటాను ఇప్పటికీ ప్రస్తావిస్తున్నాయి.

22.8 కమిషన్ అంచనా వేసిన 52% బీసీ జనాభా, ఆంధ్రప్రదేశ్‌లో బీసీ సంక్షేమ సంస్థలకు ఒక ముఖ్య ఆధారంగా నిలిచింది. బీసీలు తమ జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్లు పొందాలని వాదిస్తున్నారు.

అయితే, మురళీధరరావు కమిషన్ ఈ 52% అంచనాను ఎలా నిర్ధారించింది అన్న విషయంపై స్పష్టమైన సమాచారం ప్రజలకు అందుబాటులో లేదు. ఇది మండల్ కమిషన్ అంచనాలను అనుసరించినట్లు భావిస్తున్నారు.

ఈ అంచనాల్లో కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి:

1931 జనగణన ఆధారిత కుల గణాంకాలు మాత్రమే ఉపయోగించబడటం;

ముస్లిం / మైనారిటీ బీసీ జనాభా కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం;

ఇత్యాది అంశాలు ఉన్నాయి.


మరింత ఖచ్చితమైన వివరాల కోసం, అసలు కమిషన్ నివేదిక లేదా "టి. మురళీధరరావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (2010)" తీర్పు పత్రాన్ని పరిశీలించవచ్చు.

22.9 1979లో మండల్ కమిషన్ స్థాపనతో ఒక ముఖ్యమైన మార్పు ప్రారంభమైంది. ఈ కమిషన్ సామాజిక మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితిని అంచనా వేయడానికి ఏర్పడింది.

OBCల ఖచ్చితమైన జనాభా గణాంకాలు లేకపోవడంతో, 1931 జనగణన ఆధారంగా వీరి జనాభాను 52%గా అంచనా వేసింది.

1980లో కమిషన్ నివేదికలో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో 27% OBC రిజర్వేషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. అలాగే ఉన్నత విద్యాసంస్థల్లో కూడా ఇదే విధంగా అమలు చేయాలని సూచించింది (రాష్ట్రాల్లో ఇప్పటికే ఎక్కువ రిజర్వేషన్ ఉన్నట్లయితే మినహాయింపు).

1990లలోనే ఈ సిఫార్సులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో అమలులోకి వచ్చాయి. 2006లో కేంద్ర ప్రభుత్వం, తాము నిధులు అందించే ఉన్నత విద్యాసంస్థల్లో కూడా OBC రిజర్వేషన్లు అమలు చేసింది.


మండల్ కమీషన్ బి.సి ఉద్యమ చరిత్ర పరిచయం #BC_movement

2019లో సాధారణ వర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్ ప్రకటించబడింది.

మరిన్ని వివరాల కోసం ఈ వీడియోను చూడండి: మండల్ కమిషన్ బీసీ ఉద్యమ చరిత్ర పరిచయం (#BC_movement #mandal_commission #Bairi_naresh_nasthik)

22.10 ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs) గురించి మరింత తెలుసుకోవడానికి క్రింది లింకుల్లోని విషయాలను కూడా చదవవచ్చు:

శిష్టకరణాలు, కాలింగులు, కాలింగా కోమట్లు, తూర్పు కాపులు, కొప్పుల వెలమ, సోంది వంటి వర్గాలు Other Backward Class – Wikipedia పేజీలో పొందుపరచబడ్డాయి. అలాగే 2011 సామాజిక-ఆర్థిక మరియు కుల జనగణన (Socio Economic and Caste Census), క్రీమీ లేయర్ (Indra Sawhney కేసు), సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (NCBC) వంటి అంశాల గురించి కూడా తెలుసుకోవచ్చు.

22.11 ఉపవర్గీకరణ (Sub-categorisation – OBCs)

2017 అక్టోబర్‌లో భారత రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ గారు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. రోహిణి గారి అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో కూడిన కమిషన్‌ను నియమించారు.

ఈ కమిషన్ లక్ష్యం OBCల ఉపవర్గీకరణ (sub-categorisation) సాధ్యతను పరిశీలించడం. ఈ విషయాన్ని 2011లో జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ సిఫార్సు చేయగా, పార్లమెంటు స్థాయి కమిటీ కూడా మద్దతు తెలిపింది.

ఈ కమిటీకి మూడు ప్రధాన బాధ్యతలు అప్పగించబడ్డాయి. 13 సార్లు గడువు పొడిగింపుల తరువాత, 2023లో ఈ కమిషన్ తన నివేదికను భారత రాష్ట్రపతికి సమర్పించింది. ప్రస్తుతం ఈ నివేదికను కేంద్ర సామాజిక న్యాయం మరియు సంక్షేమ మంత్రిత్వ శాఖ / NCBC పరిశీలించాల్సి ఉంది.

22.12 ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs) – చారిత్రక నేపథ్యం

భారతదేశంలో OBCల చారిత్రక నేపథ్యం, కుల వ్యవస్థ వల్ల ఏర్పడిన దీర్ఘకాలిక సామాజిక

## Know Your Community and AISKA *(Continued from previous page)*

మరియు విద్యాపరమైన అసమానతలలో ఉంది. ఈ అసమానతలను తగ్గించడానికి ప్రభుత్వం వివిధ కమిషన్లు, రాజ్యాంగ పరిరక్షణలు మరియు రిజర్వేషన్ విధానాలను ప్రవేశపెట్టింది.

22.13 స్వాతంత్ర్యానికి ముందు సామాజిక నిర్మాణం: భారత సమాజం సంప్రదాయంగా కులాల ఆధారంగా విభజించబడింది. దీని వల్ల అనేక వర్గాలు సామాజికంగా వెనుకబడి, విద్యావకాశాలు లేకుండా, ఆర్థిక అవకాశాలు పరిమితంగా ఉండే పరిస్థితిని ఎదుర్కొన్నారు.

22.14. స్వాతంత్ర్యం తర్వాత గుర్తింపు: 1947 తర్వాత, షెడ్యూల్డ్ కులాలు (SCs) మరియు షెడ్యూల్డ్ తెగలు (STs) కాకుండా ఇతర సమాజాల్లో కూడా వెనుకబాటుతనం ఉందని భారత ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక సంక్షేమ చర్యలు అవసరమని భావించింది.

22.15 సామాజిక న్యాయం కోసం రాజ్యాంగ దృష్టికోణం: రాజ్యాంగ నిర్మాతలు సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు మరియు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్టికల్ 15(4), 16(4) వంటి నిబంధనలను చేర్చారు.

22.16 మొదటి వెనుకబడిన వర్గాల కమిషన్ (కాలేల్కర్ కమిషన్), 1953: ఆర్టికల్ 340 ప్రకారం స్థాపించబడిన ఈ కమిషన్‌కు కాకా కాలేల్కర్ అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించిన తొలి కమిషన్ ఇదే.

22.17 వెనుకబడిన వర్గాల ఉద్యమాల అభివృద్ధి: 1960ల మరియు 1970ల కాలంలో అనేక రాష్ట్రాల్లో వెనుకబడిన వర్గాలకు ఎక్కువ ప్రతినిధిత్వం మరియు రిజర్వేషన్లు ఇవ్వాలని బలమైన రాజకీయ మరియు సామాజిక ఉద్యమాలు జరిగాయి.

22.18 మండల్ కమిషన్ స్థాపన (1979): బి.పి. మండల్ అధ్యక్షతన రెండవ వెనుకబడిన వర్గాల కమిషన్ ఏర్పాటు చేయబడింది. ఇది సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారి అభివృద్ధికి చర్యలను సూచించింది.

22.19 మండల్ కమిషన్ నివేదిక: ఈ కమిషన్ ప్రకారం OBCలు భారత జనాభాలో సుమారు 52% ఉన్నారని అంచనా వేసింది మరియు 1,257 కులాలను వెనుకబడిన వర్గాలుగా గుర్తించింది.

22.20 27% రిజర్వేషన్ సిఫార్సు: మండల్ కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో OBCలకు 27% రిజర్వేషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది, ఇది ఇప్పటికే ఉన్న SC, ST రిజర్వేషన్లకు అదనంగా ఉంటుంది.

22.21 1990లో అమలు: ప్రధానమంత్రి వి.పి. సింగ్ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తున్నట్లు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రాజకీయ మరియు సామాజిక చర్చలు జరిగాయి.

22.22 సుప్రీంకోర్టు తీర్పు (ఇంద్రా సహ్నీ కేసు, 1992): సుప్రీంకోర్టు OBC రిజర్వేషన్లను సమర్థించింది. అయితే ఆర్థికంగా అభివృద్ధి చెందిన OBC కుటుంబాలను రిజర్వేషన్ ప్రయోజనాల నుండి తప్పించేందుకు "క్రీమీ లేయర్" అనే భావనను ప్రవేశపెట్టింది.

22.23 విద్యా రంగంలో విస్తరణ: OBCలకు రిజర్వేషన్లు తర్వాత కేంద్ర విద్యాసంస్థలకు కూడా విస్తరించబడ్డాయి (ఆర్టికల్ 15(4) ప్రకారం), తద్వారా విద్యా అవకాశాల్లో వారి ప్రతినిధిత్వం పెరిగింది.

22.24 NCBCకు రాజ్యాంగ హోదా (2018): 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (NCBC) కు రాజ్యాంగ హోదా కల్పించబడింది, దీని వల్ల OBC సంక్షేమానికి సంస్థాగత బలం పెరిగింది.

OBCలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలు

22.25 భారత రాజ్యాంగం ఇతర వెనుకబడిన వర్గాల (OBCs) సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రతినిధిత్వం కోసం అనేక రక్షణలు మరియు ప్రత్యేక నిబంధనలు కల్పిస్తుంది.

22.26 ఆర్టికల్ 15(4): సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్రానికి ప్రత్యేక నిబంధనలు చేయడానికి అధికారాన్ని ఇస్తుంది. ఇందులో విద్యాసంస్థలలో రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలు ఉంటాయి.

22.27 ఆర్టికల్ 15(5): సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు విద్యాసంస్థలలో (ప్రైవేట్ సంస్థలు కూడా) రిజర్వేషన్లు కల్పించడానికి అనుమతిస్తుంది. అయితే మైనారిటీ విద్యాసంస్థలకు ఇది వర్తించదు.

22.28 ఆర్టికల్ 16(4): రాష్ట్ర సేవల్లో తగినంత ప్రతినిధిత్వం లేని వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్రానికి అనుమతిస్తుంది.

22.29 ఆర్టికల్ 16(4A): ప్రభుత్వ సేవల్లో ఉన్నత స్థాయిలలో వెనుకబడిన వర్గాల ప్రతినిధిత్వాన్ని పెంచేందుకు పదోన్నతుల్లో (promotions) రిజర్వేషన్లు కల్పించడానికి అనుమతిస్తుంది.

22.30 ఆర్టికల్ 46: సమాజంలోని బలహీన వర్గాల విద్యా మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించడానికి, అలాగే వారిని సామాజిక అన్యాయం మరియు దోపిడీ నుండి రక్షించడానికి రాష్ట్రాన్ని దిశానిర్దేశం చేస్తుంది.

22.31 ఆర్టికల్ 338B: జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (NCBC) కు రాజ్యాంగ హోదా ఇస్తుంది మరియు OBC సంక్షేమానికి సంబంధించిన దాని అధికారాలు, విధులు మరియు బాధ్యతలను నిర్వచిస్తుంది.

22.32 ఆర్టికల్ 340: సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితులను పరిశీలించి, సంక్షేమ చర్యలను సిఫార్సు చేయడానికి కమిషన్‌ను నియమించేందుకు రాష్ట్రపతికి అధికారం ఇస్తుంది.

22.33 ఆర్టికల్ 342A: సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను (SEBCs) కేంద్ర జాబితాలో పేర్కొనే అధికారం రాష్ట్రపతికి ఇస్తుంది. ఈ జాబితాను సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది.

క్రీమీ లేయర్ యోచన (2008)

22.34 OBC రిజర్వేషన్ ప్రయోజనాలు నిజంగా వెనుకబడిన వర్గాలకు చేరేలా చేయడానికి క్రీమీ లేయర్ యోచన ప్రవేశపెట్టబడింది.

22.35 క్రీమీ లేయర్ భావన కేవలం ఇతర వెనుకబడిన వర్గాలకు (OBCs) మాత్రమే వర్తిస్తుంది; షెడ్యూల్డ్ కులాలు (SCs) లేదా షెడ్యూల్డ్ తెగలు (STs) కు ఇది వర్తించదు.

22.36 ఈ భావన ప్రధానంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఇంద్రా సహ్నీ కేసు (1992) తీర్పు ద్వారా స్థాపించబడింది. దీనిని మండల్ కేసు అని కూడా అంటారు.

22.37 2008లో, సుప్రీంకోర్టు ఉన్నత విద్యాసంస్థల్లో OBC రిజర్వేషన్లను సమర్థిస్తూ, క్రీమీ లేయర్‌ను తప్పించడం అవసరమని మళ్లీ స్పష్టం చేసింది.

22.38 ఆర్థికంగా అభివృద్ధి చెందిన OBC కుటుంబాలను రిజర్వేషన్ ప్రయోజనాల నుండి తప్పించడం ద్వారా అత్యంత వెనుకబడిన వర్గాలకు మద్దతు అందేలా చేస్తుంది.

22.39 క్రీమీ లేయర్ ప్రధానంగా కుటుంబ వార్షిక ఆదాయం మరియు సామాజిక స్థితి ఆధారంగా నిర్ణయించబడుతుంది.

22.40 క్రీమీ లేయర్ అర్హతను నిర్ణయించడానికి ప్రభుత్వం ఆదాయ పరిమితిని కాలానుగుణంగా సవరిస్తుంది.

22.41 ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు, రాజ్యాంగ పదవిదారులు మరియు సంపన్న వృత్తిదారుల పిల్లలు సాధారణంగా OBC రిజర్వేషన్ ప్రయోజనాలకు అర్హులు కారు.

22.42 ఇది అన్ని వెనుకబడిన వర్గాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల సమాన పంపిణీని ప్రోత్సహిస్తుంది.

22.43 క్రీమీ లేయర్ సూత్రం నిజంగా వెనుకబడిన వర్గాలపై దృష్టి పెట్టడం ద్వారా

## Know Your Community and AISKA *(Continued from previous page)*

సామాజిక న్యాయాన్ని బలపరుస్తుంది.

22.44 విమర్శకులు అంటున్నారు कि కేవలం ఆదాయం ఆధారంగా వెనుకబాటుతనాన్ని నిర్ణయించడం సరైనది కాదు, ఎందుకంటే ఆర్థిక అభివృద్ధి ఉన్నప్పటికీ సామాజిక వివక్ష కొనసాగవచ్చు.

22.45 యూట్యూబ్ వీడియో (23 నవంబర్ 2017): OBC కమిషన్ బిల్లు | లోక్‌సభలో మళ్లీ ప్రవేశపెట్టబడుతుంది.




102వ రాజ్యాంగ సవరణ చట్టం, 2018

22.46 2018లో అమలులోకి వచ్చిన 102వ రాజ్యాంగ సవరణ చట్టం, భారతదేశంలోని ఇతర వెనుకబడిన వర్గాలకు (OBCs) సంబంధించిన ముఖ్యమైన సంస్కరణ.

22.47 ఈ సవరణ ద్వారా జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (NCBC) కు రాజ్యాంగ హోదా ఇవ్వబడింది. ఇంతకు ముందు ఇది చట్టబద్ధ సంస్థగా (statutory body) పనిచేసేది.

22.48 ఈ సవరణ ద్వారా రాజ్యాంగంలో ఆర్టికల్ 338B చేర్చబడింది, ఇందులో NCBC యొక్క నిర్మాణం, అధికారాలు, విధులు మరియు బాధ్యతలు నిర్వచించబడ్డాయి.

22.49 ఆర్టికల్ 338B ప్రకారం, సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల హక్కులు మరియు రక్షణలు లభించకపోవడంపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించే అధికారం NCBCకి ఇచ్చింది.

22.50 NCBC వెనుకబడిన వర్గాల సామాజిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని సలహాలు ఇవ్వడానికి అధికారాన్ని పొందింది.

22.51 OBC సంక్షేమం మరియు హక్కులకు సంబంధించిన విషయాలను పరిశీలించే సమయంలో, ఈ కమిషన్‌కు సివిల్ కోర్ట్‌లాంటి అధికారాలు ఇవ్వబడ్డాయి.

22.52 ఈ సవరణ ద్వారా ఆర్టికల్ 342A కూడా చేర్చబడింది, ఇది సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను (SEBCs) కేంద్ర జాబితాలో ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఇస్తుంది.

22.53 OBCల కేంద్ర జాబితాలో సముదాయాలను చేర్చడం లేదా తొలగించడం కోసం పార్లమెంట్‌కు అధికారం ఇవ్వబడింది.

22.54 దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాలను గుర్తించడంలో పారదర్శకత మరియు ఏకరూపత తీసుకురావడం ఈ సవరణ లక్ష్యం.

22.55 OBCల రిజర్వేషన్లు మరియు సంక్షేమ విధానాల అమలును పర్యవేక్షించడానికి సంస్థాగత వ్యవస్థను ఇది బలపరిచింది.

OBCల ఉప-వర్గీకరణ అవసరం

22.56 OBCల ఉప-వర్గీకరణ అంటే, OBC సముదాయాలను చిన్న చిన్న వర్గాలుగా విభజించడం, తద్వారా రిజర్వేషన్ ప్రయోజనాలు సమానంగా పంచబడేలా చేయడం.

22.57 OBC రిజర్వేషన్ ప్రయోజనాల్లో పెద్ద భాగం కొంతమంది ప్రాబల్యం ఉన్న మరియు సామాజికంగా ముందున్న OBC వర్గాలకే దక్కుతోంది.

22.58 చాలా చిన్న మరియు అత్యంత వెనుకబడిన OBC కులాలు, రిజర్వేషన్ విధానాలు ఉన్నప్పటికీ, విద్యా మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో తగిన ప్రతినిధిత్వం పొందడం లేదు.

22.59 రోహిణి కమిషన్ నివేదిక ప్రకారం, దాదాపు 97% రిజర్వేషన్ ప్రయోజనాలను కేవలం 25% OBC కులాలే పొందుతున్నాయి.

22.60 సుమారు 983 OBC సముదాయాలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఉన్నత విద్యాసంస్థల్లో చాలా తక్కువ లేదా ఎలాంటి ప్రతినిధిత్వం లేదని గుర్తించబడింది.

22.61 ఉప-వర్గీకరణ లక్ష్యం 27% OBC రిజర్వేషన్‌ను అన్ని వెనుకబడిన వర్గాల మధ్య సమానంగా పంచడం.

22.62 OBC వర్గంలో అత్యంత వెనుకబడిన మరియు పక్షపాతానికి గురైన వర్గాలను గుర్తించి, వారికి ఎక్కువ అవకాశాలు కల్పించడం దీని ఉద్దేశ్యం.

22.63 ప్రస్తుత రిజర్వేషన్ వ్యవస్థలో, అభివృద్ధి చెందిన OBC వర్గాలు మరియు అత్యంత వెనుకబడిన వర్గాల మధ్య అసమాన పోటీ ఏర్పడుతుంది.

22.64 ఉప-వర్గీకరణ ద్వారా ధనిక లేదా రాజకీయంగా ప్రభావవంతమైన OBC వర్గాలు రిజర్వేషన్ ప్రయోజనాలను ఏకపక్షంగా పొందడాన్ని తగ్గించవచ్చు.

22.65 ఇది అన్ని OBC వర్గాలకు సమాన ప్రతినిధిత్వం కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది.

రోహిణి కమిషన్ మరియు OBC ఉప-వర్గీకరణ




22.66 OBCలలో ఉప-వర్గీకరణ సమస్యను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం 2017 అక్టోబర్ 2న రోహిణి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 27% OBC రిజర్వేషన్ ప్రయోజనాలను అన్ని వెనుకబడిన వర్గాల మధ్య సమానంగా పంచడం లక్ష్యంగా ఏర్పడింది. రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీని ఇది అధ్యయనం చేసి, కొద్దిమంది ప్రభావవంతమైన OBC వర్గాలే ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నాయని గుర్తించింది. అందువల్ల, అత్యంత వెనుకబడిన మరియు తగిన ప్రతినిధిత్వం లేని వర్గాలకు సరైన అవకాశాలు కల్పించేందుకు OBCలను ఉప-వర్గాలుగా విభజించాలని సిఫార్సు చేసింది.

22.67 యూట్యూబ్ (30 డిసెంబర్ 2018): OBCల ఉప-వర్గీకరణ | దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలని ప్యానెల్ కోరింది

22.68 యూట్యూబ్ 11 ఆగస్టు 2021: ఓబీసీ బిల్లుతో ఎవరికి నష్టం? | పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఓబీసీ బిల్లుపై చర్చ | iNews



## Know Your Community and AISKA *(Continued from previous page)*

22.69 12 ఆగస్టు 2021 #Pratidhwani #EtvAndhrapradesh #EtvNews


ఓబీసీ రిజర్వేషన్లపై నిర్ణయాధికారం రాష్ట్రాలకే | States Get Powers to Make their Own OBC Lists

భారత పార్లమెంట్ ఒక కీలక రాజ్యాంగ సవరణ చేసింది. ఓబీసీ జాబితాలో కొత్త కులాలను చేర్చుకునే అధికారం రాష్ట్రాలకు కల్పించింది. దీని నేపథ్యం ఏమిటి? దీని ప్రభావాలు ఏమిటి? రిజర్వేషన్ వ్యవస్థలో ఏ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి?

ఓబీసీ రిజర్వేషన్లపై నిర్ణయాధికారం రాష్ట్రాలకే | రాష్ట్రాలకు తమ స్వంత ఓబీసీ జాబితాలను రూపొందించే అధికారం లభించింది

**భారత్‌లో ఓబీసీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు**

22.70 రాజ్యాంగ పరిరక్షణలు మరియు రిజర్వేషన్ విధానాలు ఉన్నప్పటికీ, భారతదేశంలోని ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs) ఇంకా సామాజిక, విద్యా, ఆర్థిక మరియు పరిపాలనా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇవి వారి సమగ్ర అభివృద్ధి మరియు సమాన భాగస్వామ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

22.71 పరిమిత విద్యా అవకాశాలు: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనేక ఓబీసీ విద్యార్థులు సరైన పాఠశాల సౌకర్యాల లోపం, ఉపాధ్యాయుల కొరత, డిజిటల్ వనరుల లేమి, మరియు అధిక డ్రాప్‌అవుట్ రేట్ల సమస్యలను ఎదుర్కొంటున్నారు.

22.72 ఆర్థిక అసమానతలు: ఓబీసీ వర్గాల్లో పెద్ద భాగం తక్కువ ఆదాయం, నిరుద్యోగం, భూమి యాజమాన్య లోపం, ఆర్థిక వనరుల కొరత, మరియు నాణ్యమైన ఉద్యోగాలకు ప్రాప్యత లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.

22.73 తగిన ప్రాతినిధ్యం లేకపోవడం: ఉన్నత పరిపాలనా పదవులు, న్యాయవ్యవస్థ, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు మరియు విధాన నిర్ణయ స్థాయిలలో ఓబీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది.

22.74 రిజర్వేషన్ ప్రయోజనాల కేంద్రీకరణ: కొన్ని ఆధిపత్య మరియు ఆర్థికంగా బలమైన ఓబీసీ వర్గాలు ఎక్కువగా రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతుండగా, చిన్న వర్గాలు పక్కకు నెట్టబడుతున్నాయి.

22.75 క్రీమీ లేయర్ వివాదం: క్రీమీ లేయర్ వ్యవస్థలో ఆదాయ పరిమితులు, సామాజిక వెనుకబడిన స్థితి, నిజంగా వెనుకబడిన వర్గాల గుర్తింపు వంటి అంశాలపై తరచుగా చర్చలు జరుగుతున్నాయి.

22.76 సామాజిక వివక్ష: గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అనేక ఓబీసీ వర్గాలు కుల వివక్ష, సామాజిక వేరుచేయడం, మరియు పక్షపాతం సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

22.77 ఉపవర్గీకరణలో ఆలస్యం: ఓబీసీ ఉపవర్గీకరణ అమలు పరిపాలనా క్లిష్టతలు, రాజకీయ విభేదాలు, మరియు తాజా డేటా లేమి వల్ల ఆలస్యం అవుతోంది.

22.78 విశ్వసనీయ డేటా లోపం: సమగ్ర కులాధారిత సామాజిక-ఆర్థిక డేటా లేకపోవడం వల్ల సమర్థవంతమైన విధాన రూపకల్పన మరియు సంక్షేమ పథకాల సమాన పంపిణీ కష్టమవుతోంది.

22.79 రాష్ట్ర మరియు కేంద్ర జాబితాల మధ్య తేడాలు: రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల ఓబీసీ జాబితాల మధ్య తేడాలు ఉండటం వల్ల గందరగోళం మరియు పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయి.

22.80 సంక్షేమ పథకాలపై అవగాహన లోపం: అర్హులైన అనేక ఓబీసీ కుటుంబాలు స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మరియు ఆర్థిక సహాయ పథకాల గురించి తెలియకపోతున్నారు.

**ఓబీసీ సంక్షేమం కోసం ప్రభుత్వ చర్యలు**

22.81 భారత ప్రభుత్వం ఇతర వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా మరియు ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది.

22.82 ప్రీ-మాట్రిక్ స్కాలర్‌షిప్ (OBC విద్యార్థులకు): పాఠశాల స్థాయి ఓబీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి డ్రాప్‌అవుట్ తగ్గించడం మరియు చదువు కొనసాగించేందుకు ప్రోత్సహించడం.

22.83 పోస్ట్-మాట్రిక్ స్కాలర్‌షిప్: కాలేజ్ మరియు వృత్తిపరమైన కోర్సులు చదివే ఓబీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించడం.

22.84 నేషనల్ ఫెలోషిప్ (OBC విద్యార్థులకు): ఎంఫిల్, పీహెచ్‌డీ చదివే ఓబీసీ విద్యార్థులకు పరిశోధన మరియు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించడం.

22.85 నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NBCFDC): స్వయం ఉపాధి, వ్యాపారారంభం మరియు ఆదాయ వృద్ధి కార్యకలాపాల కోసం తక్కువ వడ్డీ రుణాలు మరియు ఆర్థిక సహాయం అందించడం.

22.86 కృషి సంపద పథకం: వెనుకబడిన వర్గాల రైతులు, వ్యాపారులు మరియు చిన్న వ్యాపారస్తులకు ఆర్థిక సహాయం మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం.

22.87 సక్షమ్ యోజన: వెనుకబడిన వర్గాల విద్యార్థులు మరియు యువతకు విద్యా మరియు ఆర్థిక సహాయం అందించి నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం.

22.88 నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు: ప్రభుత్వం ఓబీసీలు, డీనోటిఫైడ్ ట్రైబ్స్ (DNTs), మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EBCs) కోసం వృత్తి శిక్షణ మరియు వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

22.89 మహిళల కోసం న్యూ స్వర్ణిమ పథకం: పేదరిక రేఖకు రెండింతలు కంటే తక్కువ ఆదాయం ఉన్న వెనుకబడిన వర్గాల మహిళలకు తక్కువ వడ్డీతో రూ. 1 లక్ష వరకు రుణాలు అందించి మహిళా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తుంది.

22.90 శిల్ప సంపద పథకం: వెనుకబడిన వర్గాల సాంకేతిక, వృత్తి మరియు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందించడంపై దృష్టి సారిస్తుంది.

22.91 విద్యలో రిజర్వేషన్: కేంద్ర విద్యాసంస్థల్లో ఓబీసీలకు 27% రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఉన్నత విద్య మరియు వృత్తిపరమైన కోర్సులకు ప్రాప్యతను మెరుగుపరుస్తుంది.

22.92 ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్: కేంద్ర ప్రభుత్వ సేవలు మరియు పబ్లిక్ సెక్టార్ ఉద్యోగాల్లో ఓబీసీలకు 27% రిజర్వేషన్ అందించబడుతుంది.

22.93 13 మార్చి 2026 సుప్రీం కోర్టు తీర్పు – క్రీమీ లేయర్: "చట్టపరంగా నిలదొక్కుకోలేని విధానం" అని పేర్కొంటూ, ఓబీసీ క్రీమీ లేయర్ స్థితిని కేవలం ఆదాయం ఆధారంగా మాత్రమే నిర్ణయించలేమని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.



SC's Big Verdict on OBC Creamy Layer Status | Ankit Agrawal Study IQ

పై తీర్పుపై హిందీలో వీడియో చర్చను చూడండి: https://youtu.be/YU5bZp_xlnU?si=34lu9SwMjoDMKVvj

*(ఇంకా కొనసాగుతుంది ...)*